

అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
బుధవారం 18.01.2023



మానుకోటపై 'పొంగులేటి' నజర్

- కట్టడి కోసమే 'నూకల' జపం
- బీఆర్ఎస్‌లో అలజడి..





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి

బీఆర్ఎస్‌ను వీడే ప్రయత్నంలో ఉన్న ఖమ్మం జిల్లా సీనియర్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నజర్ మహబూబాబాద్ జిల్లాపై పడడంతో రాజకీ యంగా ఆసక్తికరంగా మారింది. జిల్లాలోని పలువురు సీనియర్ నేతలతో ఆయనకు బంధుత్వం, స్నేహం ఉండడం బీఆర్ఎస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. 'పొంగులేటి' త్వరలో బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు ప్రచారం జరుగుతుండడంతో జిల్లా బీఆర్ఎస్ నేతలు ఆయన వెంట వెళ్లకుండా ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే జిల్లా పర్యటనలో సీఎం కేసీఆర్ నూకల రామ చంద్రారెడ్డిని కీర్తించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌ను వెంటనే నాయకత్వం అప్రమత్తం చేసి పలువురు నేతలతో ఇప్పటికే మంతనాలు జరిపినట్లు సమాచారం. జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లోని సీనియర్ నేతలు 'పొంగులేటి'తో టచ్‌లో వుండే అవకాశముందనుకున్న నేతలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇంటెలిజెన్స్ వర్గాలు సైతం ఈ నేతలపై నిఘా విధించినట్లు తెలుస్తుంది.

మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో టచ్‌లో వున్నారా ? టచ్‌లో వుంటే ఎవరున్నారు..? ఎంత మంది ఆయనతో పార్టీని వీడే అవకాశముందన్న అంచనాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. 'పొంగులేటి' బీఆర్ఎస్ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉండడం, త్వరలో తన రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకొని పార్టీని వీడే ఆలోచనలో వుండడంతో ఆయనకు అత్యంత సన్నిహితులుగా వున్న నేతలపై బీఆర్ఎస్ నాయకత్వం దృష్టి సారించింది. నష్ట నివారణకు పార్టీ నాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి అత్యంత సన్నిహితుడు కావడం గమనార్హం. బీఆర్ఎస్ ఏర్పడిన నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గం నుండి తొలిదశలో ఆ పార్టీలో చేరిన నేత నూకల నరేష్‌రెడ్డి కావడం గమనార్హం. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో 'పొంగులేటి' బిఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతుండడంతో నూకల నరేష్‌రెడ్డి, ఆయన అనుచరుల నిర్ణయం ఎలా వుంటుందన్న విషయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

'నూకల' జపం..

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి పేరును సీఎం కేసీఆర్ మహబూబాబాద్ జిల్లా బహిరంగసభలో జపించడం చర్చనీయాంశంగా మారింది. 'నూకల' 1957 నుండి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1972లో ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా విజయం సాధించడం గమనార్హం. పి.వి. నర్సింహారావుకు 'నూకల' గురువు కావడం గమనార్హం. నీలం సంజీవరెడ్డికి చెప్పి తనతోపాటు పివికి మొదటి సారి మంత్రివర్గంలో చోటు కల్పించిన ఘనత కూడా 'నూకలదే. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 30 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి సత్యాగ్రహం చేసి ముషీరాబాద్ జైలుకు వెళ్లివచ్చారు. 4సార్లు రాష్ట్ర మంత్రిగా, 2 సార్లు ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన నూకల రామచంద్రారెడ్డి 55 ఏండ్లకే గుండెపోటుతో మృతిచెందారు. ఉన్నట్టుండి హఠాత్తుగా సీఎం కేసీఆర్ 'నూకల' పేరును స్మరించడం, మహబూబాబాద్, వరంగల్‌లలో నూకల రామ చంద్రారెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు ఒక విద్యాసంస్థకు ఆయన పేరు పెడుతామని ప్రకటించడం వెనుక రాజకీయ కోణం వున్నట్లు రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో 'పొంగులేటి'కి సన్నిహితులుగా 'నూకల' బంధువులున్నా నేపథ్యంలో వారిని కట్టడి చేయడానికే సీఎం 'నూకల' జపం జపిస్తున్నారని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మాజీ ఎంపి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలను శాసించిన నూకల రామచంద్రారెడ్డి సొంత బావమరిది రామసహాయం సురేందర్‌రెడ్డి మనువడికి ఇటీవలె 'పొంగులేటి' కూతురుతో వివాహం జరిగింది.

'నూకల' బంధువులపై నజర్..

మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, గార్ల మండలాల్లో 'పొంగులేటి' ప్రభావం వుండే అవకాశముందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మాజీ మంత్రి, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డికి స్వయాన బావమరిది మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి కావడం గమనార్హం. 'రామసహాయం' మనువడికి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూతురినిచ్చి వివాహం చేశారు. దీంతో తాజాగా 'పొంగులేటి' రాజకీయ అడుగుల నేపథ్యంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా జిల్లా రాజకీయాలపై పడే ప్రభావంపై బీఆర్ఎస్ నాయకత్వం అప్రమత్తమైంది. మహబూబాబాద్ జిల్లాలో 'రామసహాయం'కు రాజకీయంగా పలుకుబడి వుంది. ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన లేకపోయినా, జిల్లాలో ఆయనకు పట్టుంది. ఈ క్రమంలో నూకల నరేష్‌రెడ్డి ఆయన అనుచరులు పార్టీ వీడకుండా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు సమాచారం. 'పొంగులేటి' ప్రభావం జిల్లాపై పడకుండా ఇప్పటికే మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌లను అప్రమత్తం చేసిన రాష్ట్ర నాయకత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తుంది.





ప్రేమ విఫలంతో జంట ఆత్మహత్యాయత్నం

- యువతి మృతి, ప్రాణాపాయ స్థితిలో యువకుడు

నవతెలంగాణ-ములుగు

ప్రేమ విఫలం చెందిందని ప్రేమికులిద్దరు ఆత్మహత్యాయత్నం చేసుకోగా యువతి మృతిచెందగా యువకుడు ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్న సంఘటన మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే తాడ్వాయి మండలం లింగాల గ్రామానికి చెందిన యువకుడు కొమరం ప్రభాస్, మహబూబాద్ జిల్లా గంగారం మండలం చెందిన యువతి సువర్ణపాక యమున(18) ఇరువురు కొన్ని సంవ త్సరా లుగా ప్రేమించుకుంటున్నారు. వారి ప్రేమను కుటుంబ పెద్దలు అంగీ కరించకపోవడంతో మంగళవారం మధ్యాహ్నం లింగాల, దుబ్బగూడం సరిహద్దు ప్రాంతంలో ప్రేమికులు ఇద్దరు పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డారు. యమున అక్కడిక్కడే మృతిచెందగా ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న ప్రభాస్‌ను చికిత్స నిమిత్తం ములుగు జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనతో రెండు కుటుంబాల్లో నెలకొన్న శోకసంద్రం అంతా ఇంతా కాదు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రణాళిక బద్ధంగా కంటి వెలుగు క్యాంపులకు ప్రజా సమీకరణ : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నిర్వహించే కంటి వెలుగు క్యాంపులలో ప్రజలు పాల్గొనేలా ప్రణాళిక బద్ధంగా సమీకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ పై మంగళవారం సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సీఎం కేసీఆర్ జనవరి 18న ఖమ్మంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తారని, జిల్లాలో జనవరి 19న ఉదయం 9 గంటలకు 25 ప్రదేశా లలో కంటి వెలుగు క్యాంపులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన మానవ వనరులు, సామాగ్రి, మెడికల్ మిషనరీ, మందులు కళ్లద్దాలు సిద్ధం చేశామన్నారు. క్యాంపుల వద్ద మౌలిక సదుపాయాలు స్థానిక సంస్థలు కల్పిస్తాయని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రజా సమీకరణ కీలకమవుతుందని సూచించారు. జిల్లాలోని ప్రతి మండల స్థాయిలో ఏపిఎం వారి మండలాల్లోనే గ్రామాలలో జరిగే కంటి వెలుగు క్యాంపులు, దానికి ప్రజా సమీకరణ అవలంభిస్తున్న విధానాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్త, అంగన్వాడీ టీచర్, రేషన్ షాప్ డీలర్లు, మహిళా సంఘాల వీఓఏ లు బృందాలుగా ఏర్పడి క్యాంపులకు ప్రణాళికబద్ధంగా ప్రజలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో కంటి వెలుగు ఆహ్వాన పత్రికలను ప్రజలకు ఆ ప్రాంతాలలో క్యాంపు ఏర్పాటు చేసే 24 గంటల ముందు మాత్రమే అందించాలని సూచించారు. ప్రతిరోజు క్యాంపు వద్ద 120 నుంచి 130 మంది ప్రజలు పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేసు కోవాలని, వీరిలో కూడా సగం మంది ఉదయం సగం మంది మధ్యాహ్నం వచ్చేవిధంగా ముందస్తు సమాచారం అందజేయాలని సూచించారు. గ్రామాలలో జనాభా ఆధారంగా ఎన్ని రోజులు క్యాంపులు నిర్వహించడం జరుగుతుందో గమనించి దానికి అనుగుణంగా ప్రజా సమీకరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న సాంస్కృత సారధి కళాకారులు గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దివాకర, డీఎంహెచ్ఓ శ్రీరామ్, ఎంపీడీఓలు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

నడిరోడ్డుపై భారీ గుంత..... ప్రయాణం ఎలా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల-కొయ్యూర్ ప్రధాన రహదారిపై నిత్యం బొగ్గు లారీలు, ఇసుక లారీలు పరిమితికి మించి లోడ్ వేసుకొని వెళ్లడంతో రోడ్డుపై అడుగుకో గుంత ఏర్పడి ప్రయాణికులు ప్రయాసకు గురవుతున్న పరిస్థితి. మల్లారం డబ్బగట్టు శివారులో నడిరోడ్డుపై రైతులు పొలాలకు వేసిన పైప్ లైన్ పగులడంతో పెద్ద గోతిలా ఏర్పడి నీరి చేరింది. దీంతో ప్రయాణికులకు రాత్రి వేళల్లో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇప్పటికే పలువురు ప్రయాణికులకు తరుచూ చిన్నచిన్న ప్రమాదాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి గుంతను పూడ్చి, రోడ్డుకు



మరమ్మతులు చేపట్టాలని తాడిచెర్ల, మల్లారం, డబ్బగట్టు, చిన్నతూండ్ల, పెద్దతూండ్ల గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.



గుడిసెలు తొలగించే ప్రసక్తే లేదు

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంబాల పోషాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామ ప్రభుత్వ భూమిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరుపేదలు వేసిన గుడిసెలను ఎట్టి పరిస్థితుల్లోనైనా తొలగించే ప్రసక్తే లేదని సీపీఐ(ఎం) ములుగు జిల్లా నాయకులు అంబాల పోషాలు అన్నారు. మంగళవారం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గుడిసె వాసుల సమావేశంలో పోషాలు మాట్లాడారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పేద ప్రజలు గుడిసెలు వేసుకున్న భూమి నూటికి నూరు శాతం ప్రభుత్వ భూమి అని అన్నారు. ఇందుకు సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రస్తుతం మండల తాహసిల్దార్ రాజకుమార్ కూడా ఇది ప్రభుత్వ భూమి అని కొద్ది రోజుల క్రితమే పంచనామా నిర్వహించడం జరిగిందన్నారు. కొందరు బడా భూస్వాములు వ్యాపారం పేరుతో లక్షల రూపాయలు సంపాదించేందుకు ఈ భూమిపై కొత్త నాటకానికి తెరలేపారన్నారు. గతంలో సుమారు 30 సంవత్సరాల పాటు ఈ స్థలాన్ని గ్రామపంచాయతీ అంగడిగా వినియోగించిన విషయం ఒక్కరికి తెలుసని అన్నారు. జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య రద్దు చేసిన 30 ఎకరాల పట్టాభూమి జోలికి తాము రావడం లేదని అదనంగా ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిలోనే పేదలు గుడిసెలు వేశారని అన్నారు. కొందరు కావాలని బెదిరింపులు, అరెస్టులు, కేసులతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారన్నారు. గూడు లేని ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునే వరకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎవరు రాజకీయం చేసినా వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి నాయకులు ఈవిషయంపై మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారని అన్నారు. ప్రభుత్వమే స్వచ్ఛందంగా ప్రభుత్వ భూమి పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి జిల్లా, రాష్ట్ర నాయకులు పొదిల్లా చిట్టిబాబు, బీరెడ్డి సాంబశివ, పీఏసీఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, జిట్టబోయిన రమేష్, అంతటి నాగరాజు, పలువురు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్
- సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ రఘువరన్ అధ్యక్షతన 7స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించారు. శ్రీహర్షిణితోపాటు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని అధికారులతో సమీక్షించారు. సమస్యలు, శాఖల పనితీరు, అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందరర్భంగా శ్రీహర్షిణి మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అబివృద్ధికి అవసరమైన సహజ వనరులు అధికంగా ఉన్నాయన్నారు.. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రజలు లబ్ది పొందేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని, ప్రజాప్రతినిధులంతా సహకరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... వివిధ శాఖల అధికారులు వారి వద్దకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సమస్యలను ఓపికగా విని పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. వ్యవసాయ పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయశాఖ అధికారులకు ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన మత్స్య పరిశ్రమ, పాడిపరిశ్రమల ద్వారా రైతులు లబ్దిపొందేలా చూడాలని అన్నారు. వరి పంటనే కాకుండా ఇతర పంటలను పండించడంపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామాల్లో, అటవీ ప్రాంతాల్లో హరిత హారం పెంపొందించాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. దేశంలో ఎక్కడి లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రైతులు వరి, పత్తి, మిర్చి కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై ఆలోచించాలని రైతులకు తక్కువ పెట్టుబడితో లాభసాటిగా ఉండే ఆయిల్ ఫామ్ సాగుపై అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయ శాఖ హార్టికల్చర్ పశు సంవర్ధక శాఖ సమన్వయంతో నిరుద్యోగులకు ఇండస్ట్రీస్ నెలకొల్పే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, జెడ్పీటీసీలు గౌర్రె సాగర్ పులి తిరుపతిరెడ్డి జోరుకా సదయ్య, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు విజయ్ భాస్కర్ సంజీవరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సురభి వెంచర్‌లో గోల్‌మాల్ ...!

- తహసీల్దార్ ఎదుట గోడు వెల్లబోసుకున్న బాధితులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండల తహశీల్దారు కార్యాలయం పరిధి చింతగట్టు పరిధిలో సర్వే నెంబర్ 69లో సురబి వెంచర్ పేరుతో వెలిసిన ప్లాట్లలో గోల్‌మాల్ జరిగిందని సుమారు 50 మందికిపైగా బాధితులు మంగళవారం స్థానిక తహసీల్దార్ బండి నాగేశ్వర్ రావును కలిసి సంబంధిత డాక్యుమెంట్లను చూపించి గోడు వెల్లబోసుకున్నారు. అయితే బాధితులు చూపిన డాక్యుమెంట్ల ప్రకారం సర్వే నెంబర్ 69లో పట్టాదారు తనకున్న పట్టా కన్నా ఎక్కువ విస్తీర్ణం రిజిస్ట్రేషన్ చేసినట్లు తహసీల్దార్ గుర్తించారు. ధరణిలో ఇలాంటి పొరపాట్లు ఎప్పుడు జరగలేదని సాక్షాత్తు తహసీల్దారే విస్తుపోవడం గమనార్హం. అలాగే పెంబర్తి శివారు గంటూర్‌పల్లిలో ఒక సర్వే నెంబర్‌లో అసలు భూమి లేకున్నా ఈ పట్టాదారు ప్లాట్ బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్‌కు సిద్ధమైనట్లు అదే సర్వే నెంబర్ కలిగిన వర్ణ సమ్మిరెడ్డి తహశీల్దారు బండి నాగేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేశారు. అయితే ఒకే సర్వే నెంబర్‌పై ఎక్కువ విస్తీర్ణం రిజిస్ట్రేషన్ కావడం సాంకేతిక లోపమా.. మరేదైననా.. అనేది విచారణ చేస్తే కానీ తెలియదని తహసీల్దార్ వాపోయారు. అయితే ఇలాంటి సంఘటనలు మండల పరిధిలో ఎక్కువ మొత్తంలో వెలుగుచూస్తున్నట్లు పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. ఒకే సర్వే నెంబర్‌లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణం ధరణి పోర్టల్‌లో నమోదు కావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కొంత మంది ఈ అవకాశాన్ని అదునుగా తీసుకొని క్షేత్రస్థాయిలో భూములు లేకున్న ధరణి పోర్టల్‌లో నమోదైన సర్వే నెంబర్లను ఆధారంగా చేసుకొని ఎక్కువ మందికి రిజిస్ట్రేషన్‌లు జరుగుతుండడంతో అసలు బాదితులు లబోదిబోమంటూ గుండెలు బాదుకుంటున్నారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్ ధరణి పోర్టల్‌లో దొర్లుతున్న తప్పిదాలపై సరైన విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

'హాత్ సే హాత్ జోడో' యాత్రను విజయవంతం చేయాలి

- సమన్వయంతో పనిచేస్తే అధికారంలోకి రావడం ఖాయం
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 26 నుండి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టబోయే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ హాత్ సే హాత్ జోడో యాత్ర సన్నాహక సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఐతా ప్రకాష్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. ఏఐసీసీ పిలుపు మేరకు జనవరి 26 నుంచి భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. భారత్ జోడోయాత్ర రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాద యాత్ర చేస్తున్న సందర్భంలో పాదయాత్రలో రాహుల్‌గాంధీ ప్రజలు, రైతులు, యువకుల సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర కొనసాగుతుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుబంధం చేస్తామని, నకిలీ పురుగుల మందులు, నకిలీ విత్తనాలను అరికట్టడానికి కఠిన చట్టం తీసుకొస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జనవరి 26 నుంచి ప్రతి ఇంటికి, ప్రతి గడపకు రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని తీసుకువెళ్తా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచేలా భారత్ జోడో యాత్ర సాగుతుందని, ఈ యాత్ర ద్వారా దేశ ప్రజల్లో రాహుల్ గాంధీ ఓ భరోసా నింపుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితో ప్రతీ ఒక్క కార్యకర్త కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇదే పనిగా రాష్ట్రంలోని కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం కో కన్వీనర్ దూడపాక శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగుమ్మడి శ్రీదేవి,మండల అధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, జిల్లా నాయకులు, బుర్ర కొమురయ్య, ఐఎన్టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, తాజా మాజీ జెడ్పీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ రాజేందర్

నవతెలంగాణ-కన్నాయిగూడెం

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రత్నం రాజేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వేగవంతంగా అమలు చేస్తూ ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ శక్తులకు అంటగడుతోందన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో ఐదు లక్షల కోట్ల రాయితీలు ఇచ్చి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ పెట్టుబడుదారులను పెంచి పోషిస్తున్నదని అన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, కూలీలు పెద్ద ఎత్తున ఆందోళన చేసి, దేశవ్యాప్త సమ్మె చేసినప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తానని సర్వే చేసి ఇప్పటి వరకు హక్కు పత్రాలు ఇవ్వకుండా తాత్సరం చేస్తున్నారని అన్నారు. ఫారెస్ట్ అధికారులు మాత్రం పోడు సాగు దారులపై దాడులు చేస్తు తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కావిరి సుధాకర్, రామారావు, చిరంజీవి, లక్ష్మణ్ రావు,అజయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్- 4 తదితర పోటీ పరీక్షలకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 17 నుండి 31లోపు http://tsstudycircle.co.inవెబ్‌సైట్‌లో వివరాలను పొందుపరచాలని అన్నారు. విద్యార్థులు తల్లితండ్రుల సంవత్సరాదాయం రూ.3 లక్షలు మించొద్దని, జనవరి 15 తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం అందించాలన్నారు. 100 మంది అభ్యర్థులకు నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఇవ్వనుండగా, ఏదైనా డిగ్రీ ఉతీర్ణులైన వారు అర్హులని ఆమె పేర్కొన్నారు.



మాకు న్యాయం చేయండి...

- బాధిత తల్లిదండ్రుల వేడుకోలు

నవతెలంగాణలి-చిట్యాల

కొడుకులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి గోడును వెలిబుచ్చారు. వివరాల్లోకెళ్తే... మండలం లోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన క్యాతం భూమయ్యకు ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె ఉంది. అందరికీ పెళ్లిళ్లు జరిగాయి. కొడుకులకు ఒక్కొక్కరికి నాలుగు ఎకరాల భూమిని పంచిచ్చారు. కూతురికి ఎకరం భూమి ఇచ్చారు. తండ్రి వద్ద రెండు ఎకరాల భూమి ఉండగా రూ.16 లక్షల అప్పు ఉంది. ఉన్న రెండెకరాల భూమి అమ్ముకుందామని భావించగా కొడుకులు అడ్డుపడుతూ ఇబ్బందుల గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు. తనను మాన సికంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారని కన్నీటి పర్యంతమ య్యారు. ఇటీవల పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశానని, తనకు ఎలాగైనా న్యాయం చేయాలని బాధితుడు వేడుకున్నాడు. సంబంధిత మండల రెవెన్యూ, జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు వేడుకున్నారు.

మిరపలో తెగుళ్ల నివారణ చర్యలు తప్పనిసరి

నవతెలంగాణ-మహదేవపూర్

మిరప పంటలో తెగుళ్ల నివారణకు చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి డి రమేష్, వ్యవసాయ అధికారి ప్రభావతి రైతులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని మిరప పంటల క్షేత్రస్థాయి సందర్శన చేపట్టి వారు మాట్లాడారు. మిర్చి సాగు చేసే రైతులు దుక్కి నుండే సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి నల్ల తామర పురుగు ఉధృతి తగ్గిందని తెలిపారు. ముఖ్యంగా లేబుల్ గుర్తింపు పొందిన క్రిమి సంహారక మందులను వాడాలన్నారు. ఉద్యానశాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ మిరప నారు జూలై మొదటి వారం నుండి నాటితే పురుగు ఉధృతి నుంచి తప్పించుకోవచ్చన్నారు. తెగుళ్ల నివారణకు సంబంధిత అధికారుల సూచనల మేరకు మందులు పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి ధర్మేందర్, రైతులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


నవతెలంగాణ-గణపురం



మండలం లోని కర్కపల్లి యుపిఎస్ పాఠశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్ హాజరై మాట్లాడారు. చిన్నతనంలో చదివి మళ్ళీ కలవడం గొప్ప వరమన్నారు. చిన్ననాటి తీపి గుర్తులు నెమరేసుకొని అప్పటి ఉపాధ్యాయుల తో కలిసిపోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆదిరెడ్డి. రవీం దర్, శ్రీనివాస్‌రెడ్డి, అచ్చా సుదర్శన్, మల్లయ్య, నర్సింగరావు, శంకర్, రాజు, భాస్కర్‌రెడ్డి, మొగిలి, శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







నాసిరకంగా సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు

- వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 27వ వార్డులో నాణ్యతతో ఉన్న డ్రైనేజ్ కాలువల్ని పండగ ముందు ధ్వంసం చేసి వాటి స్థానంలో నాసిరకంగా కొత్త డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నారని, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కాంట్రాక్టర్ కుమ్మకు అయ్యాడని వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. మంగళవారం సంబంధిత పనులను పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైన్ ల నిర్మాణంతో మంచినీటి పైపులు పగిలిపోయి తాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పదిరోజులగా మున్సిపల్ డ్రైనేజీల కోసం తవ్విన కాలువల్లో చిన్నారులు, వృద్ధులు జారీ పడిన ఘటనలున్నాయన్నారు. మున్సిపల్ ఇంజీనీరింగ్‌శాఖ పర్యవేక్షణ కొరవడిందన్నారు. గతంలో నిర్మించిన అనేక నిర్మాణాల్లోనూ నాణ్యత లోపించిందని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధి విలీన గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. అబివృద్ధి ఉన్నచోటే మళ్లీ అభివృద్ధి చేయడం సరికాదన్నారు. మునిసిపల్ కమిషనర్ స్పందించి టెండర్లు రద్దు చేసి కొత్తగా చేపట్టే పనులను పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కస్తూరి రమేష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దొండపాటి మధుకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మోహన్, సారంగపాణి, నరేష్, క్రాంతి, పవన్, రాజు, చంద్రమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను జీవో 16లో చేర్చి ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహించారు . అనంతరం డీఎంహెచ్ఓ ధనసరి శ్రీరామ్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15 సంవత్సరాల నుంచి చాలి చాలని వేతనాలు తీసుకుంటూ ప్రజల ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలకమైన పాత్ర వారు పోషిస్తున్నారని తెలిపారు .కరోన సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేసారని గుర్తు చేశారు. వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, బేసిక్-పే అమలు చేయాలని, పని భారం తగ్గించాలని, టార్గెట్ల ఒత్తిడి, ఆన్ లైన్ వర్కర్స్ పేరిట సుమారు 16 గంటల పనిభారం,ఆర్థికం భారం తగ్గించి రూ.5వేలు రిస్క్ అలవెన్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంటవెలుగు ప్రోగ్రాంలో డీఏ ఇవ్వాలని ,35రోజులు ఐచ్ఛిక సెలవులతోపాటు 180రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ రిజిస్టర్ ఖర్చుల కోసం రూ.2500 ఇవ్వాలని, రొటీన్ ఇమ్యునైజేషన్‌కు సంబంధించిన అలవెన్సు బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు సుజాత ,ముతక్క ,మంజుల ,సంధ్యారాణి, జ్ఞానేశ్వరి, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు ఇవ్వాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ-మంగపేట

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన రూ.3వేల గౌరవ వేతనాలు వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షురాలు కొప్పుసూరు రమణ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్న భోజన సమయంలో మండలంలోని కత్తిగూడెం పాఠశాలలో తోటి కార్మికులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గత సంవత్సరం మార్చిలో ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన 3 వేల గౌరవ వేతనాలు వెంటనే అందించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తున్న కూరగాయల ధరలతో వంట సాధ్యం కాదని కోడిగుడ్ల ధరలు సైతం విపరీతంగా పెరిగినందున కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లు నెరవేర్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర, శానపురి లలిత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

19న కార్యకర్తల సదస్సు : ఎంఎస్‌పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 19న జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగే మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పీ) జిల్లా ముఖ్య కార్యకర్తల సదస్సును విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి, కన్వీనర్ గట్ల రాజన్న పిలుపునిచ్చారు. మండలంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికలు వస్తున్నాయని అన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఎన్నికలను ఉపయోగించుకొని సరియైన నాయకున్ని ఎన్నుకోవాలన్నారు. జిల్లా రాజకీయాల పై ఎజెండాతో పనిచేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని అనానరు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళల ప్రాతినిధ్యం తో పాటు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో సమానత్వం కోసం పనిచేయాలన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్, ఎంఎస్‌పి జిల్లా కో కన్వీనర్ నోముల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి, మండల కన్వీనర్ల సురేష్, సీనియర్ నాయకులు సత్యం, మహిళా నాయకురాలు విజయ పాల్గొన్నారు.

'అనాథ పిల్లల హక్కుల కోసం పోరాటం'

నవతెలంగాణ - ములుగు

అనాథ పిల్లల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని మహాజన సోషలిస్టు పార్టీ ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో అనాథ పిల్లల కేంద్రాన్ని మంగళవారం ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి) నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనాథ పిల్లల సంక్షేమానికి 7 సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలమెల్లదిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో కాలేజీలు, చిన్న జిల్లా కేంద్రాలలో పాఠశాలలు ఏర్పాటు చేస్తూ అనాథల పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు. వారికి విద్యా,ఉద్యోగ, సంక్షేమ ఉపాధి రాజకీయ రంగాలలో ఐదు శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అనాథ పిల్లలకు స్మార్ట్ కార్డులు మంజూరు చేయాలని, వారి సంక్షేమాన్ని చూస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అండగా నిలవాలన్నారు. వారికి బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ దండోరా జాతీయ సీనియర్ నాయకులు నెమలి నర్సయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కొడరి సాంబయ్య, ఎంఎస్‌పీ జిల్లా సీనియర్ నాయకులు నద్దునూరి రమేష్, సంస్థ ప్రధాన నిర్వాహకురాలు రేజీ చాకో, సిస్టర్ జోలి సంస్థ కోఆర్డినేటర్ తాడేం మాధవి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సొసైటీ గ్రామ కమిటీ చైర్మన్‌గా జంగిడి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ముదిరాజ్ సొసైటీ ఎడ్లపల్లి గ్రామపంచాయతీ కమిటీ చైర్మన్‌గా జంగిడి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సొసైటీ సంఘం భవనంలో సంఘం సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. సొసైటీ చైర్మన్‌గా జంగిడి శ్రీనివాస్, వైస్ చైర్మన్ తోట రాజసమ్మయ్య,కార్యదర్శి అక్కిన వెని అశోక్, డైరెక్టర్లుగా ఇండ్ల పెద్ద సారయ్య, చెన్నవెని పిరయ్య,అక్కినవెని సుమన్,తోట రమేష్,చింతకింది వెంకటస్వామి, సుంకరి సురేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ ముదిరాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు దెబ్బెట నగేష్, ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షుడు రుద్రవెన మోహన్, మండల కన్వీనర్ సమ్మయ్య, మహేందర్, నర్సయ్య, శివ సారయ్య పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించకుంటే కఠిన చర్యలు

- ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 200 ప్రసవాలు జరగాలి
- 108 వాహనాల్లో ప్రసవాల పట్ల కలెక్టర్, ఎమ్మెల్యే ఆగ్రహం



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య సిబ్బంది నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలు , తగ్గిన ప్రసవాల సంఖ్య , గత 15 రోజుల్లో సంబంధిత 2 శిశు మరణాలు తదితర అంశాలపై స్థానిక ఎమ్మెల్యేతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఆసుపత్రులలో వైద్యులు, వైద్య సిబ్బంది కొరత లేకుండా, మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించి నప్పటికి ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 100 పడకల ఆసుపత్రిలో 30మంది వైద్యులు, 6 గైనకాల జిస్టులు మొత్తం 36 మంది వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ గత నెల ప్రసవాలు తక్కువ కావడం విచారకరమని అన్నారు. ప్రతి నెలా కనీసం 200 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. 108 అంబులెన్స్ లో ప్రస వం అయ్యే పరిస్థితికి గల కారణాలను ఆరా తీశారు. క్రిటికల్ గర్భిణుల కేసులను గుర్తించి అప్రమత్తంగా ఉంటూ, సకాలంలో ఆసుపత్రిలో జాయిన్ చేయాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది బయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ పరిశీలించి వేతనాలు చెల్లింపు చేపట్టాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ అంబులెన్స్‌లను మాత్రమే వినియోగించాలని సూచించారు. జెడ్పీటీ సీలు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆస్పత్రులను తనిఖీ చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య శాఖలో ఖాళీలను భర్తీ చేస్తూ, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు పనిచేయాలని తెలిపారు. డీఎంహెచ్ఓ నుంచి ఆశా కార్యకర్త వరకు వైద్య శాఖలో పని చేసే ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఆకస్మిక తనిఖీలప్పుడు సిబ్బంది అందుబాటులో లేరని, బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్ పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ వద్ద ఉదయం తొమ్మిది గంటలకు సకాలంలో వైద్యులు తప్పనిసరిగా రావాలన్నారు. ఇటీవల 108 వాహనాల లో ప్రసవాలు జరిగే వరకు , ఆసుపత్రిలో చేర్చకుండా సదరు ప్రాంత ఏఎన్ఎం కార్యకర్తలు ఏమి చేస్తున్నారని మండిపడ్డారు. వారి పై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కే శోభ, జెడ్పీటీసీలు, డీఎంహెచ్ఓ శ్రీరామ్, మెడికల్ సూపరింటెండెంట్ సంజీవయ్య, పాల్గొన్నారు.

వోల్వో డ్రైవర్ల జీతాలు పెంచాలి : గండ్ర సత్యనారాయణరావు

- టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే ఓసీ-2లో పనిచేస్తున్న వోల్వో కాంట్రాక్టు డ్రైవర్లకు వేతనాలు పెంచాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఓసీ-2 గనివద్ద 10 రోజులుగా సమ్మె చేస్తున్నజిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి ఆచప మద్దతు తెలిపి మాట్లాడారు. 10 రోజులుగా ప్రైవేటు ఓల్వో డ్రైవర్లు జీతాల పెరుగుదలకు సమ్మె చేస్తుంటే సదరు ఎస్విఈసీ కాంట్రాక్టర్, సింగరేణి యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం విచాకరమన్నారు. అనంతరం సింగరేణి అధికారులకు, సదరు కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. వోల్వో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు



గుమ్మడి శ్రీదేవి, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు అంబాల శ్రీను, బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, ఉడుత మహేందర్, భువన సుందర్, గూట్ల తిరుపతి, తదితరులు ఉన్నారు.

వోల్వో డ్రైవర్లకు అప్పం కిషన్ మద్దతు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓపెన్ కాస్ట్ -2 వోల్వో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దీక్షకు మంగళవారం వైయస్సార్ తెలంగాణ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ సంఘీభావం తెలిపారు. అనంతరం కిషన్ మాట్లాడుతూ వారికి జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగే వరకూ వైయస్సార్ టీపీ కృషి చేస్తుందని అన్నారు.

పనుల్లో నాణ్యతాలోపం : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మంగపేట

మన ఊరు-మన బడి కార్యక్రమంలో పలు గ్రామపంచాయతీల్లో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి ఆరోపించారు. మంగళవారం మండలం లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. లక్షలాది రూపా యలు వెచ్చించి పనులు చేపడుతున్నా ఆదిలోనే పిల్లర్లు, బేస్మెంట్, గోడలు నెర్రెలుబారాయని అన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకపు పనులతో నిర్మిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్, డీఈఓ స్పందించి నాణ్యత లోపించిన పాఠశాలల నిర్మాణాలు కూల్చి



న్యాణ్యతతో తిరిగి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి.సిద్ధు, హేమంత్, సాగర్, వెంకట్, ఈశ్వర్, ముకేష్ లు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా గ్రామాల్ని అభివృద్ధి చేయాలి : డీఎల్పీఓ

నవతెలంగాణ-మంగపేట

2023-24 ఆర్థిక సంవత్సరం గ్రామపం చాయతీల అభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక మేరకు గ్రామాలను అభివృద్ధి చేయాలని ములుగు డీపీఓ దేవరాజ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ, ఎంపీఓ, లైన్ డిపార్టు మెంట్, వైద్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగ న్వాడీ సిబ్బంది, వెటర్నరీ సిబ్బందితో గ్రామపం చాయతీ అభివృద్ధి ప్రణాళికపై ఒక రోజు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలు పేద రికం లేని మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన ప్రజ లు, పిల్లల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీటి



వనరులను సమకూర్చడం, పచ్చదనం పరిశుభ్రత, తదితర అంశాలపై 2023-24 ఆర్థిక సంవత్సర జీపీ అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె శ్రీధర్, ఎంపీఓ శ్రీనివాస్, వెంకటాపురం ఎంపీడీఓ బాబు, వైద్యులు నిఖిల్, యమున, వెటర్నరీ వైద్యుడు రాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గజ్జి మల్లికార్జున్ కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు గజ్జి మల్లికార్జున్ కుటుంబానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రూ.103000 ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ శ్రీనివాసరెడ్డి మంగళ వారం అందజేశారు. మల్లికార్జున్ చిత్రప టానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మల్లికార్జున్ కుటుంబాన్ని మంత్రి కేటీఆర్ చరవాణిలో పరామర్శించారని, ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్, రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి అండగా ఉంటామని భరోసా ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, సోషల్ మీడియా మండల కన్వీనర్ పథ్వీరాజ్, సర్పంచుల ఫోర మ్ మండల అధ్యక్షులు మోహన్ రాథోడ్,



దుంపల గూడెం సర్పంచ్ రాజునాయక్, రాజన్ననాయక్, పస్రా గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసచారి, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చందూలాల్, సీనియర్ నాయకులు సుమలత, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి గణేష్‌లాల్, పస్రా ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, తాడువాయి సీనియర్ నాయకు లు మోహన్‌రెడ్డి, మలిదశ ఉద్యమ కారుడు వెంకట రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రమేష్, పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ఏర్పాట్లను డీఎంహెచ్ఓ పరిశీలన

నవతెలంగాణ -ములుగు

ములుగు మండలం దేవ నగర్ గ్రామపంచాయతీ పరి ధిలో కంటి వెలుగు కార్యక్ర మాన్ని నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను మంగళ వారం డీపీఓ కొండ వెంకయ్య డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య పరిశీలించారు. గ్రామ సర్పంచ్ రాములు, గ్రామపంచాయతీ సిబ్బందితో చర్చించారు. కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే ప్రజలకు అన్ని సౌక ర్యాలు కల్పించాలని వారు సూచించారు. టెంట్లు, కుర్చీలు, తాగునీరు వంటి



సౌకర్యాలు కల్పించాలని అన్నారు.



యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా గొప్ప సమ్మారావు

నవతెలంగాణ-మంగపేట

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా గొప్ప సమ్మారావు రెంవసారి ఎన్నికయ్యారు. ఈ నెల 13, 14న రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగిన 5వ, రాష్ట్ర మహాసభల్లో గొప్ప సమ్మారావును రెండవ సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికచేయడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఆదివాసీ ఉపాధ్యాయుడుగా ఉన్న సమ్మారావు సంఘంలో కీలకమైన పదవులను చేపట్టి రాష్ట్ర కార్యదర్శి రెండుసార్లు ఎన్నికవడంపట్ల ఉపాధ్యాయ సంఘా లు హర్షం వ్యక్తం చేశాయి. సమ్మారావు ఉపాధ్యాయుల, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తూ సమస్యల సాధనకు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శులు ములుకాల వెంకటస్వామి, కొండ చెంచయ్య, కోశాధికారి పొడెం సమ్మయ్య, మండల అధ్యక్షులు గుండం పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు గంగభవాని పాల్గొన్నారు.



కేవీపీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలో మంగళవారం కేవీపీఎస్ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఎన్నుకున్నారు. కాటారం మండల అధ్యక్షుడిగా గుమ్మలపల్లి గ్రామానికి చెందిన కొలుగూరి రవీందర్, గౌరవ అధ్యక్షునిగా నస్తూర్ పల్లి గ్రామానికి చెందిన మెరుగు రాజ్ , మండల ప్రధాన కార్యదర్శిగా గూడూరు గ్రామానికి చెందిన అరికిల్ల శ్రీనివాసు, ఉపాధ్యక్షుడిగా చంటి మల్లేష్, సభ్యులుగా సాయిని నియమించారు. దళితుల అభ్యున్నతికి కేవీపీఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణకై ముందు వరసలో నిలుస్తుందని అన్నారు. నేటికీ దళితులపై కుల వివక్ష, అంటరానితనం కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడానికి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనార్టీలందరూ ఏకం కావాలని కేవీపీఎస్ ఉద్యమాలకు సహాయ సహకారాలు అందించి ఉద్యమాల్లో పాల్గొనాలని కోరారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కాటారం, మహాదేవపూర్, మహా ముత్తారం, మల్హర్, పలిమేల మండలాలకు చెందిన 23 మందికి మంజూరైన రూ.6.45 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి సహా య నిధిని విపత్తులకే పరిమిత చేసిందని, ఏనాడు పేదలను ఆదుకోవాలనే ఆలోచన చేయలేదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో సుమారు రూ.8 కోట్ల మేర సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని, ఈనాడు జడ్పీ చైర్మన్గా నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు మరో రు.7 కోట్ల విలువ చేసే చెక్కులను అందించినట్టు తెలిపారు. 40 ఏండ్లు ఈ ప్రాంతాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజలను పట్టించుకున్న దాఖలాల్లేవన్నారు. భూపాలపల్లి జిల్లాలోని ఐదు మండలాలు అభివృద్ధికి దూరమయ్యాయని దీనిపై చర్చించాలన్నారు. అనంతరం మండల పరిధి గారేపల్లికి చెందిన జర్నలిస్టు వేముల శ్రీశైలంగౌడ్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. మహాదేవపూర్ ఎంపీపీ రాణిబాయ్ రామారావు, జిల్లా నాయకులు జక్కు రాకేష్, కాటారం మండల అధ్యక్షుడు, ఎంపీ టీసీ తోట జనార్ధన్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ దబ్బేట రాజేష్, భూపల్లి రాజు, ఎంపీటీసీ బాసాని రవి, బండం రాజమణి, సర్పంచ్ రాజమౌళి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండల పరిధికి చెందిన గొరుకంటి విమలకు రూ.60వేలు, కుక్కడపు సత్తమ్మకు రూ.10వేలు, మేకల జంపయ్యకు రూ.14,500,జగరి సమ్మయ్యకు రూ.15వేలు, రత్న శ్రీనివాస్ రెడ్డికి రూ.24 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా మంగళవారం జెడ్పి చైర్మెన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షిణి అందజేశారు. అలాగే మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన ఏనుగు రాజమ్మ మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పుట్ట మధు పరామర్శించారు. అధైర్య పదొద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సర్పంచ్ అడ్డురి కుమార స్వామి, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, భూపాలపల్లి జిల్లా నాయకుడు జక్కు రాకెష్, మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, నాయకులు యాదగిరి రావు,కోట రవి, పులిగంటి మల్లేష్ పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని వినతి

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం ఇబ్రహంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బోర్ర వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఇబ్రహీం పల్లె గ్రామానికి చెందిన నాయకులు జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన జడ్పీ చైర్పర్సన్ త్వరలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మించడానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. మోయిజ్ ఖాన్, రవి, శ్రీనివాస్, పిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



వరి సాగు పట్ల రైతులకు సూచనలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

యాసంగి వరి సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త దామోదర్ రాజు రైతులకు పలు సూచనలు చేశారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు బద్దం పల్లె, కొరికి శాల గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించారు. వరి పంట సాగులో చీడలు, తెగుళ్ల వచ్చే పరిస్థితులను వాటి నివారణకు వాడాల్సిన పురుగుమందులను పోషకాల మోతాదులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త నాగభూషణం, ఎంటమోలాజిస్ట్ శ్రావణ్, నరసయ్య, మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, ఏఈఓలు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



సహ చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సమాజంలోని అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు ఆయుధంగా వినియోగించుకోవాలని తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక నూతన క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షుడు చెర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అవినీతి నిర్మూలనకు ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. సహచటాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. సహచట్టంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని దాని ప్రాధాన్యతను ప్రజలకు, యువతకు,, రైతులకు, అవగాహన కల్పించేందుకు సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఏపీఎం రవివర్మ, రమేష్ వివిధ పంచాయతీ కార్యదర్శులు సహ చట్టం జిల్లా సమితి సభ్యులు తిరుపతి, రమేష్, సారయ్య, విజయేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ యువత క్రీడాల్లో రాణించాలి

నవతెలంగాణ-మంగపేట

గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై మక్కువ పెంచుకుని రాణించాలని జాతీయ మిర్చీ టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబ శివరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అకినేపల్లి మల్లారం ఎస్టి కాలనీ యూత్ సభ్యులకు రూ.2 వేల విలువైన వాలీబాల్ కిట్టు అందజేశారు. క్రీడలు మానసిక ఉల్లాన్ని కలిగించడంతోపాటు శరీర ధృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో గెలుపుకి పునాది వేసుకోవాలని యువతకు సూచించారు. అనంతరం జానంపేట అకినేపల్లి మల్లారం జట్ల మధ్య జరిగిన వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కీ వెంకన్న ప్రశాంత్, రాజు, బొడ్డు ముత్యాలరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకఅధికారి, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ హరిప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల, సూర్యానాయక్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు పరీక్ష శిబిరాలను మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. రెండు బృందాల వైద్య సిబ్బందితో మాట్లాడి ఈనెల 19న ప్రారంభించనున్న కంటివెలుగు శిబిరానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సర్పంచులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, పిహెచ్‌సి వైద్యాధికారి సాయికృష్ణ, సర్పంచులు కందకట్ల రవి, భూక్య రమేష్, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పూర్వ వైభవానికి కృషి చేయాలి



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల కేంద్రంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ వేలేరు మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతీకార్యకర్త సైనికుడిగా పని చేయాలని కోరారు. పార్టీ సంస్థాగతనిర్మాణంలో భాగంగా గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

మండల అధ్యక్షుడిగా పిన్నింటి తిరుపతిరెడ్డి

అనంతరం మండలంలోని అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు సమావేశానికి హాజరై సీనియర్ నాయకుడు పిన్నింటి తిరుపతి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి తీర్మాన పత్రాన్ని నియోజకవర్గ ఇంఛార్జి, పార్టీ జిల్లా అధ్యక్షులకు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీచర ఎంపీటీసీ జల్తారి సంపత్, మాజీ సర్పంచ్ కాలేరు చిన్నబాబు, గాదె వాసుదేవరెడ్డి, సంజీవరెడ్డి, మిల్కూరి మధుసూదన్, శ్రీపతి రమేష్, జోడుముంతల సంపత్, సలీం మాలీక్, ప్రశాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..



నవతెలంగాణ-కాజీపేట

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్ డిఈఈ ప్రశాంతకృష్ణసాయి అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి అధ్వర్యంలో రైల్వే ఉద్యోగులకు కాజీపేట రైల్వే స్టేడియంలో నిర్వహిస్తున్న క్రీడల్లో భాగంగా మంగళవారం క్రికెట్ పోటీలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలక్ట్రికల్ లోకో షెడ్ డిఈఈ ప్రశాంత కృష్ణ సాయి, కాజీపేట లా అండ్ఆర్డర్ సిఐ మహేందర్‌రెడ్డి, ఆర్పిఎఫ్ సిఐ సంజీవరావు హాజరు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉలసం కలుగుతుందని శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, సభ్యులు ప్రశాంత్, ధరావత్ రఘు, ప్రవీణ్, ప్రశాంత్, మాధవరావు, తెలంగాణ రైల్వే జాక్ చైర్మన్ కోంద్ర నర్సింగారావు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డిఎల్ఎస్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ పాక వేద ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా సోమశేఖర్



నవతెలంగాణ- హన్మకొండ

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా హనుమకొండ జిల్లాకు చెందిన కే.సోమశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టీఎస్‌యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మేకల సదాశివరెడ్డి, పెండెం రాజులు తెలిపారు.. ఇటీవల రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ 5వ రాష్ట్ర మహాసభల్లో ఈ మేరకు ఎన్నికైనట్లు తెలియజేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కషి చేస్తూ విద్యారంగం పరిరక్షణ కోసం తనవంతు బాధ్యతగా కృషి చేస్తున్న సోమశేఖర్ ఎన్నికపట్ల వారు హర్షంవ్యక్తం చేశారు. ప్రస్తుతం సోమశేఖర్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మల్లక్‌పల్లి ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన టిఎస్ యుటిఎఫ్ కార్యవర్గానికి హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

కారు ఆటో ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-కమలాపూర్

ఆటోను కారు ఢీకొట్టడంతో ఆటోడ్రైవర్ మృతి చెందినట్లు సిఐ సంజీవ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని చెరువు మత్తడి వద్ద కమలాపూర్ వైపుగా వస్తున్న ఆటోను వెనకాల నుంచి వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ చనిపోయినట్లు తెలిపారు. వివరా ల్లోకి వెళితే ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన మేకల రఘుపతి (40) కొంతకాలంగా హనుమకొండలోని హంటర్ రోడ్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటూ ఈనెల 16న సోమవారం రోజున భీంపల్లిలో ఒక కార్యక్రమానికి తన ఆటోలో వెళ్లి తిరిగి వస్తుండగా కమలాపూర్ చెరువు మత్తడి వద్ద ఉప్పల్ గ్రామానికి చెందిన మొండేద్దుల దేవేందర్ తన కారును వేగంగా నడుపుకుంటూ వచ్చి ఆటోను వెనకాల నుంచి బలంగా ఢీకొట్టడంతో రఘుపతి తలకు, మెడ, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. కొద్దిసేపటి తర్వాత విషయం తెలుసుకున్న రఘుపతి బంధువులు చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టరు మెరుగైన వైద్యం కోసం హనుమకొండ ఏకశిలా హాస్పిటల్‌కు పంపించారు. అక్కడి డాక్టర్లు పరిశీలించి పేషెంట్ కండిషన్ సీరియస్ ఉండడంతో హనుమకొండ ఎంజిఎం హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని సూచించారు. తీవ్రగాయాల పాలైన ఆటో డ్రైవర్ మేకల రఘుపతి చికిత్స పొందుతూ రాత్రి 8 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. మృతుని భార్య మేకల పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏఈ సంపత్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

గత కొంత కాలంగా చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధి హసన్‌పర్తి విద్యుత్ ఏఈగా పనిచేస్తున్న సంపత్‌రెడ్డి బదిలీపై వెళుతున్నారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి సెక్షన్ ఆఫీసులో విద్యుత్ ఏఈ సంపత్‌రెడ్డిని సెక్షన్ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఏఈ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ హసన్‌పర్తి విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది ఇప్పటి వరకు అందించిన సహాయసహకారాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, రౌతు రమేష్‌కుమార్, లైన్‌మెన్‌లు కుమార్, జూనియర్ లైన్‌మెన్‌లు చంద్రమూర్తి, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్‌లు, నిర్మాణాలు జరగకుండా చర్యలు

గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

బల్దియా పరిధిలో అనధికార లే ఔట్ లు, నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారు లను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో అనధికార లే ఔట్‌లు, నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలు సులువుగా, వేగవంతంగా భవన నిర్మాణాల అనుమతులు పొందుటకు రాష్ట్రపురపాలక శాఖ మంత్రి కేటీఆర్ టీఎస్ బిపాస్‌ను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. భవన నిర్మాణానికి టీఎస్ బిపాస్‌లో దరఖాస్తు చేసుకొన్న 21రోజుల్లోగా అనుమతులు మంజూరు చేయాలన్నారు. అనధికార లేఔట్లు, నిర్మాణాలు జరుగకుండా కఠినంగా వ్యవహరించి బల్దియా ఆదాయం పెరిగేలా తగుచర్యలు చేపట్టాలన్నారు. 26 ఆగస్టు 2020 తర్వాత అనధికారలే ఔట్లు జరగకుండా చైన్‌మెన్లు, టిపిబిఓలు ఆయా డివిజన్లలో క్షేత్ర స్థాయిలో ప్రతిరోజు తిరిగి గుర్తించాలన్నారు. అనుమతి లేని లేఔట్లు, బఫర్ జోన్ లలో నిర్మించే భవనాలు, డివియేషన్‌ల వివరాలు పై అధికారులకు తెలియజేసి నిర్మాణాలు ప్రాథమిక దశలో ఉన్నప్పుడే తొలగించాలని పేర్కొన్నారు.

ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లలో నిర్మాణాలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత పూర్తిగా టౌన్‌ప్లానింగ్ అధికారులపై ఉందన్నారు. అధికారిక, అనధికారిక లే అవుట్ ల మధ్య గల ప్రయోజనాల గురించి నగరప్రజలకు వివరించి చైతన్య పరచాలని అన్నారు. అధికారిక లే అవుట్ల ప్లాట్లకు భవన నిర్మాణ అనుమతులు సులభంగా మంజూరి, సహజసిద్ధమైన ప్రాణాలిక బద్ధమైన సౌకర్యవంతమైన జీవనానికి కావలసిన వాతావరణం, రోడ్లు, డ్రైనేజ్, పార్కులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనధికార/అనుమతి లేని లేఔట్లో ప్లాట్ల కొనుగోలు వల్ల విక్రయదారునికి ఎన్నో నష్టాలు కలుగుతాయని, స్థలాల క్రయవిక్రయాల యాజమాన్య హక్కులలో చట్టపరమైన సమస్యలు తలెత్తుతాయని, టి ఎస్ బి పాస్ లో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం జరగదని, రోడ్లు, మంచినీటి సరఫరా, మురుగు కాల్వల స్ట్రీట్ లైట్లు ఏర్పాటు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరగదని, అన్నారు. బ్యాంకు వారు లోన్ మంజూరి చేయరని తెలిపారు. ఈ సమీక్షలో సిటీ ప్లానర్ వెంకన్న, ఉప కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, జోనా, డిసిపి ప్రకాష్ రెడ్డి, ఏసీపీలు శ్రీనివాసరావు, బషీర్, టిపిఎస్ లు శ్రీకాంత్, అనిల్ కుమార్, తేజశ్విని,, వెంకట రమణ, సంధ్య, టిపిబిఓ ఖాజా షరీఫ్, నరేందర్, రాజు, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

దళిత టీచర్‌పై దాడిచేసిన మతోన్మాదులను శిక్షించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లిఖార్జునను కులంపేరుతో దూషిస్తూ బలవంతంగా దేవుడు గుడికి తీసుకుపోయి బొట్టు పెట్టించి అతన్ని అవమానపరుస్తూ గ్రామ వీధుల్లో ఊరేగించి అనాగరిక చర్యలకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద దుండగులు చేసిన దుశ్చర్యలను ఖండిస్తూ మనువాదులపై కేసులు నమోదు చేయాలంటూసీఐటీయూ, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ సర్కిల్లో ముందు హనుమకొండ సిఐటియూ జిల్లా కమిటీ అధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగినది. అనంతరం సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు జి. ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల సారంగపాణిలు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికరంగాల్లో ఎంతో పురాభివద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిగా చూడలేని దుర్మార్గపు స్థితి నేడు బిజెపి పాలనలో సర్వ సాధారణమైందని బిజెపి ప్రభుత్వం వేల సంవత్సరాల వాటి బూజుపట్టిన మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందని మతం పేరుతో దైవభక్తి ముసుగులో ప్రజల్లో చిచ్చు పెడుతుందని దళితులు గిరిజనులు మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తూ రాజ్యాంగ స్వరూపాన్నే చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని దళితుడైన మల్లికార్జున కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును పెట్టి శిక్షించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ సిఐటియు, జిల్లా నాయకులు పుల్లా అశోక్, నీదిగొండ రజిత, బొంత కొమురవెల్లి, కూస రాజేష్, డి రమేష్, వి రాజు, యు. శివాని, సమ్మయ్య, జైపాల్, ఎన్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

'నవతెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరించిన తూర్పు ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-వరంగల్

ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు అని కాలోజి నారాయణరావు అన్న మాటలను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపని నరేందర్ గుర్తు చేశారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నెపునేని నరేందర్ 'నవతెలంగాణ' క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 'నవ తెలంగాణ' వరంగల్ బ్రాంచ్‌మేనేజర్ బోయినపల్లి దేవేందర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్ పాల్గొన్నారు. అనంతరం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం 'నవతెలంగాణ' పత్రిక ముందు వరుసలో ఉంటుందన్నారు. గన్‌కంటే పెన్నుకు గొప్ప బలం ఉన్నది అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే వార్తలు రాయాలన్నారు. అప్పుడే ప్రజల్లో పత్రికలపై విశ్వాసం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్లు సురేందర్, రాజేందర్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-నడికూడ

రాబోయేకాలంలో పరకాలనియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శాయం పేట మండలం ప్రగతిసింగారం గ్రామంలోని ఆయన నివాసంలో నడికూడ మండలం సర్వాపుర్, పులిగిళ్ళ, నర్సక్కపల్లి, వరికొల్, రాయపర్తి, నార్లాపూర్ గ్రామాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంలో సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన చేయడంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ ఏకైక ఎజెండాగా పెట్టుకున్నదని వారీ కుట్రలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని ఎప్పటికపుడు తిప్పికొట్టాలన్నారు.

అసత్య ప్రచారాలను ధీటుగా ఎదుర్కోవాలని కోరారు. గులాబీ జెండా నీడలోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రత్యర్థులపై యుద్ధం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు. నాయకులు, కార్యకర్తలు యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నడికుడ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి పాడి కల్ప నా దేవి, సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, మండల నాయకులు మచ్చ రవీందర్, కొడపాక కరుణాకర్, గ్రామాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, సర్పంచులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక చొరవతో మండలం అభివృద్ధి : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

ఎమ్మెల్యే పెద్ది కషితో ఖానాపురం మండల రహదారులకు మహర్దశ వచ్చిందని,ఖానాపురం మండలం గ్రామపంచాయతీలకు గాను రూ.12.36 కోట్ల నిధులు రోడ్లకు మంజూరు చేశారని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు. మంగళవారంఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవోనెం.35 ద్వారా రూ.10.20 కోట్లు పంచాయతీరాజ్ ద్వారా నిధులు విడుదల చేశారని, రూ.5.3 కోట్ల ఐటిడిఏ నిధులతో మంగళవారి పేట పరిధిలో బీటీరోడ్ల మంజూరు చేసి మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మండల ప్రజానీకం తరపున ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మండల మొత్తంగా విడుదలైన నిధులను చేయాల్సిన పనులను సమావేశంలో వివరించారు. పంచాయితీ రాజ్ నిధుల ద్వారా బీటి రోడ్లు ధర్మరావు పేట గ్రామం నుండి పగడాలగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు 2 కిలోమీటర్లకు గాను కోటి 40 లక్షల తో పూర్తి చేయాలన్నారు. బుధరావుపేట గ్రామ హైస్కూల్ నుండి వయా మోడల్ స్కూల్ మనుబోతులగడ్డ గ్రామం వరకు బీటీ రోడ్డు 2.18 కిలోమీటర్లకు ఒక కోటి 27 లక్షలు,ఖానాపురం రెండో బస్టాండ్ సెంటర్ నుండి పెద్దమ్మ గడ్డ రోడ్డు 1200 మీటర్లకు రూ.24 లక్షలు,అయోధ్యనగర్ గ్రామం నుండి గంగదేవిబోడు 2 కిలోమీటర్లకుగాను రూ.1.25 కోట్లతో బీటీ రోడ్లు మంజూరై పనులు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. అనంతరం ఐటిడిఏ నిధులతో ఉమ్మడి మంగళవారి పేట గ్రామపంచాయతీగాను 6 కోట్ల మూడు లక్షల రూపాయల నిధులతో మంగళవారి పేట ఎన్‌హెచ్ 365 నుండి వయా బద్రుతండా మర్సాగిబోటు తండా 3.500 కిలోమీటర్ల గాను 2 కోట్ల 3 లక్షలతో బీటీ రోడ్డు, మంగళవారిపేట ఎన్‌హెచ్ 365 నుండి వయా గొల్లగూడెం తండా, బోటిమీదితండా,నాజీ తండా వరకు 3 కిలోమీటర్ల గాను కోటి 60 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డు,కొత్తూరు గ్రామం నుండి బాలు తండా, ధర్మరావుపేట వరకు 4 కిలోమీటర్లు గాను 2 కోట్ల 40 లక్షల రూపాయలతో బీటీ రోడ్డుకు నిధులు విడుదలైనట్లు పేర్కొన్నారు.పంచాయతీ రాజ్ బీటీ రోడ్ల రెన్యువల్ కోసం బుధరావుపేట, ధర్మరావుపేట బీటీరోడ్డు 4 కిలోమీటర్ల గాను 59 లక్షలు,ఖానాపురం రెండవ బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు సిసి డబుల్ రోడ్డు 18 ఫీట్ల వెడల్పుతో రోడ్డుకు గాను 81 లక్ష రూపాయలు, హనుమాన్ విగ్రహం నుండి వయా హరిజనవాడ-పోలీస్ స్టేషన్ వరకు బీటిరోడ్డు రెన్యువల్ కొరకై 10 లక్షల రూపాయలు, ఖానాపురం ఆయకట్ట రోడ్డు వరకు16 లక్షలు,దబ్బీర్ పేట-కీర్యతండ వరకు 21లక్షలు,పెద్దమ్మగడ్డ-మనుబోతులగడ్డ 26 లక్షల రూపాయలతో బీటి రోడ్ల రెన్యువల్ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలు నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్,మండల నాయకులు పులిగిల్ల యాదగిరి,ఖానాపురం యూత్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జీఎస్సార్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ దేవు సాంబయ్య తల్లి దేవు లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబ సభ్యులను టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణరావు మంగళవారం సందర్శించి పరామర్శించారు.

ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట గ్రామ కమిటీ అధ్యక్షులు ఏరుకొండ శంకర్, వంగాల తిరుపతి రెడ్డి, కల్లెపు వంశీ, సురేష్, ఏరుకొండ నాగరాజు, సూదగాని శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలి

నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో జి.నాగయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంపై దేశ రైతాంగం పోరాటాలకు సన్నద్ధం కావాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి నాగయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన 2023 నూతన క్యాలెండర్‌ను శివనగర్ ప్రజాసంఘాల ఆఫీసులో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల కపట ప్రేమ ఒలకబోస్తున్నదని దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అప్పజెప్పడం కోసం గత సంవత్సరం వ్యవసాయ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చాడని ఆ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం పోరాటాలు చేస్తే వ్యవసాయ వ్యతిరేక చట్టాలను వెనక్కు తీసుకొని, ఆ సందర్భంలో రైతులకు లిఖితపూర్వకంగా హామీలు ఇచ్చారని, రైతులు సంక్షోభంలో కూరుకుపోయి పెట్టుబడులురాక ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్రం ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హామీల అమలుకు దేశవ్యాప్తంగా మరోసారి రైతాంగం పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు జగదీష్, మహిళా సంఘం రాష్ట్ర నాయకులు ఎన్.రత్నమాల, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి సింగారపు బాబు, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వచ్చే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, కో-కన్వీనర్ జన్ను మధుకర్ కోరారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌ను మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం 8 ఏళ్ల గడుస్తున్నా నేటికీ వర్గీకరణ చేయకపోవడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు కేంద్ర మంత్రులు ఎన్నో వేదికలపై మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన మొండివైఖరినివీడి వర్గీకరణ సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేయాలని వారు కొండేటి శ్రీధర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు గజ్జిరాజు, ఇనుముల పూర్ణ, కవ్వంపల్లి దేవి ప్రసాద్, దిలీప్, అభిలాష్, శ్రీకాంత్, నితిన్, ప్రేమ్,హర్ష ప్రశాంత్, సాయి, మల్లన్న, రవి పాల్గొన్నారు.

మతోన్మాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీపీఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య




నవతెలంగాణ-ఐనవోలు

మతోన్మాదుల బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం వెంకటాపురంలో దీకొండ ఉప్పలయ్యఅధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో లింగయ్య మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకిక విలువైనవి దెబ్బతీస్తూ క్రిస్టియన్ మైనార్టీ దళితులపట్ల హత్యలు, అత్యాచారాలు, దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయా యని దేశంలో వారి వారి మతాచారాలను సాంప్రదాయాలను దెబ్బతీసే విధంగా కుట్రలు చేస్తుందని ఈ కుట్రలను కమ్యూనిస్టు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు ముల్కల గూడెం సర్పంచ్ బండి పర్వతాలు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనం లేక అద్దె భవనాలలో ఉంటున్నారు. అలాగే ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్న వాటి పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయడం లేదని ధ్వజమెత్తారు.

వెంకటాపూరం సీపీఎం గ్రామ కార్యదర్శి ఎన్నిక

సిపిఎం పార్టీ గ్రామ నూతన కార్యదర్శిగా కొంకాల నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శిగా దీకొండ ఉప్పలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



క్రికెట్ పోటీలో నెల్లుట్ల ప్రథమ స్థానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో యాకుబ్ టీం జనగామ ప్రీమియర్ లీగ్ సీసన్-2 క్రికెట్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన యాకుబ్ 11 స్టార్స్, నెల్లుట్ల టీంకి పది వేల రూపాయలు మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ చిట్ల ఉపేందర్ రెడ్డి బహుకరించారు. వీరి వెంట ఎంపిపి చిట్ల జయశ్రీ, టీం బృందం ఉన్నారు.

కంటి వెలుగు కార్యక్రమానికి సర్వం సిద్ధం











నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రేపటి నుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమం నిర్వాణ కోసం జిల్లా వ్యాప్తంగా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక అధికారులతో పాటు లెస్సనింగ్ అధికారులను కూడా నియమించారు. వీరు తమకు కేటాయించిన గ్రామాల్లో, మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు క్యాంపుల నిర్వాహణ కోసం అవసరమయ్యే సామాగ్రి సరిగా ఉందో లేదో అని తనిఖీ చేస్తారు. టెంట్లు, కుర్చీలు, టేబుల్స్, సైడ్ వాల్స్, తాగునీటి వసతి, టాయిలెట్స్ సౌకర్యం తదితర అవసరాలు ఖచ్చితంగా ఉండాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించిన విషయం తెలిసిందే. క్యాంపులు సకాలంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్వహించే బాధ్యత ప్రత్యేక అధికారులదే.

అధికారుల వివరాలు...

పట్టణంలోని 11వ వార్డు, 5వ వార్డుకు జనగామ ఆర్డీవో మధుమోహన్, జనగామ రూరల్ ఓబుల్ కేశపూర్ క్యాంపుకు జిల్లా పరిషత్ సీఈవో వసంతను ప్రత్యేక అధికారులుగా నియమించారు. అలాగే బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట, ఆలింపురం గ్రామాల్లో ఏర్పాటు చేసే కంటి వెలుగు క్యాంపు నిర్వహణకు జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్‌ను, స్టేషన్ గణపురం మండలంలోని ఘన్పూర్‌స్టేషన్, తాటికొండ, ఇప్పగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపులకు స్టేషన్‌గన్పూర్ ఆర్డీవో కృష్ణవేణిని, లింగాలగణపురం మండలంలో లింగాల ఘనపూర్, నెల్లుట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపులకు ప్రత్యేక అధికారిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కేఆర్ లతను నియమిస్తూ కలెక్టర్ ఆదేశించారు. జాఫర్‌గడ్ మండలము జాఫర్‌గడ్, కోనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపు నిర్వహణకు జిల్లా వెటర్నరీ ఎనిమల్ హస్బండ్రీ ఆఫీసర్ మనోహర్‌ను, దేవరుప్పుల మండలంలో దేవరుప్పుల, ధర్మపురం గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపులకు జిల్లా విద్యాశాఖ అధికారి రాము, తరిగొప్పుల మండలానికి జిల్లా ఫిషరీస్ అధికారి నాగబాబు, నర్మేట మండలానికి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి వెంకన్నను, రఘునాథ్పల్లి మండలంలోని రఘునాథపల్లి, కంచనపల్లి, కోమళ్ళ గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపుల నిర్వహణకు జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్‌ను, చిల్పూరు మండలంలోని నశికల్, శ్రీపతి పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపులో నిర్వహణకు మైనింగ్ ఏడి రామాచారిని, పాలకుర్తి మండలం లోని పాలకుర్తి, గూడూరు, వావిలాల గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపుల నిర్వహణకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రాంరెడ్డిని, కొడకండ్ల మండలంలోని కొడకండ్ల, రామవరం గ్రామాల్లో ఏర్పాటు చేసే క్యాంపులో నిర్వహణకు భూ సేకరణ ప్రత్యేక కలెక్టర్ రాధిక రమణిని ప్రత్యేక అధికారులుగా నియమించారు.

లెస్సనింగ్ అధికారులు వీరే...

కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ విజయవంతం అయ్యేందుకు జిల్లాకు చెందిన అధికారులను లెస్సనింగ్ అధికారులుగా నియమించారు. జనగామకు మున్సిపల్ కమిషనర్ రజిత, బచ్చన్నపేటకు జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ నాగేశ్వర శర్మ స్టేషన్గన్పూర్‌కు డిఎల్‌పి ఓ.వెంకట ప్రసాద్, లింగాలఘనపూర్‌కు జిల్లా సివిల్ సప్లై అధికారి రోజారాణి, జాఫరర్‌ఘడ్‌కు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అడినల్ ప్రాజెక్టు డైరెక్టర్ నూరుద్దీన్, దేవరుప్పుల మండలానికి పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, రఘునాథ్ పల్లి మండలానికి డిఎల్పిఓ పార్థసారధిని, చెల్పూరుకు ప్లానింగ్ ఆఫీసర్ ఇస్మాయిల్ ను, పాలకుర్తికి ఈపిఆర్.చంద్రశేఖర్, కొడకండ్లకు డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతిని నియమించారు.

కంటివెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్ల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాట్లను సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన గ్రామసభ నిర్వహించడం జరిగింది. కావున గౌరవ వార్డు మెంబర్లు,గ్రామస్థాయి కమిటి సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, మహిళ స్వయంసహాయక సంఘాలు,యువజన సంఘాలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తప్పక పాల్గొనవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కావున అందరూ సకాలంలో సమావేశంనకు హాజరు కావాలని తెలిపారు. హైస్కూలులో ఉదయం 8.00లకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొన వలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం శంకరయ్య, ఏఎన్ఎం, ఆశవర్క్స్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు ఏర్పాట్లును పరిశీలించిన ఎంపిపి

లింగాలఘనపురం : 19వ తేదీన ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంభందించి, నెల్లుట్ల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, లింగాల ఘనపురం ఎంపీపీ గౌరవ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలనీ, అదే విధంగా కార్యక్రమానికి వచ్చే ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, కుర్చీలు, నీటి సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డాక్టరు, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత కంటి వెలుగు ఇంటింటి సర్వే

చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సింగారపు కుమార్

తొర్రూరు : కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేయాలని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సింగారపు కుమారు, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డిలు అన్నారు. తొర్రూరు మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 19వ తేదీన అన్నారం రోడ్డులోని సబ్ సెంటర్ నందు కంటి పరీక్షలు నిర్వహిస్తారని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలంగాణలో అంధత్వ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి కార్యక్రమం అని అన్నారు. మొదటి దశ కంటి వెలుగు కార్యక్రమం సక్సెస్ అయిందని, అదే స్ఫూర్తితో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ప్రతి వార్డులో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇది ప్రభుత్వ పథకమని 18 సంవత్సరముల పైబడిన వారు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని కంటి అద్దాలను తీసుకోవాలన్నారు. ఈ వంద రోజుల కార్యక్రమం గురించి పట్టణంలో బోర్డులు పెట్టి ప్రచారం చేయాలని, కంటి పరీక్షలు విజయవంతం చేయడానికి ప్రతివార్డుకు ఒక వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్ ఆర్‌పి, ఆశ, అంగన్వాడి వర్కర్‌లను నియమించామన్నారు. శనివారం, ఆదివారం తప్ప వారంలో అన్ని రోజుల్లో క్యాంప్‌లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, కొలుపుల శంకర్, హెల్త్ అసిస్టెంట్ రాజు. ఆర్పీలు, అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎంపీడీవో సింగారపు కుమార్

తొర్రూర్‌రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారుల సమన్వయంతో తొర్రూరు మండలంలో విజయవంతం చేయాలని ఎంపీడీవో సింగారపు కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండలంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమయ్యే అమ్మాపురం, నాంచారి మడూర్ గుడిబండ తండా గ్రామ పంచాయతీలకు సంబంధించిన సిబ్బందితో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయుటకై పంచాయతీ పరిధిలోని ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ కంటి వెలుగు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లక్ష్యసాధనకై ఎవరు అలసత్వం వహించిన ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ పరిధిలో సమీక్షలు నిర్వహించుకుంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆయన తెలిపారు. శని, ఆదివారాలు మినహా అన్ని రోజుల్లో ఈ కంటి వెలుగు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అవసరమున్న ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో అంధత్వ నివారణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మంచి కార్యక్రమం అని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని గ్రామంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇది ప్రభుత్వ పథకమని 18 సంవత్సరముల పైబడిన వారు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు తీసుకొని ఉచితంగా కంటి పరీక్ష చేయించుకొని కంటి పరీక్ష అద్దాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి గౌస్, ఐకెపి సీసీలు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకెపి వివోఏలు, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం అవగాహనతో చేపట్టాలి : జిల్లా కలెక్టర్ శశాంక

బయ్యారం : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అవగాహనతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు నిర్వహణ కొరకు సిబ్బంది చేపడుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కంటిచూపు పరిశీలన వైద్యాధికారి విధులు కంటి పరీక్షలు ఆన్లైన్ ద్వారా ట్యాబ్‌లో నమోదు కళ్ళజోళ్ళ పంపిణీ వంటి పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం పరీక్ష కేంద్రానికి వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడుతూ కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటే చూపు స్థిరత్వంగా వుంటుందని, లేని పక్షంలో శాశ్వతంగా చూపు కోల్పోయే ప్రమాదముందని తెలియజెప్పారు. మొహమాటానికి పోరాదని డాక్టర్‌ల వద్ద సమస్యలు చెప్పుకుంటేనే పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి అంబరీష్, ఎంపీడీఓ చలపతిరావు, తహశీల్దారు రమేష్, వైద్యాధికారి రాజ్ కుమార్, సర్పంచ్ ధనసరి కోటమ్మ వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

శ్రీరామగిరి కాంగ్రెస్ వార్డు సభ్యులు మాధురి ప్రశాంత్ బీఆర్ఎస్‌లో చేరిక

కండువ కప్పి ఆహ్వానించిన జెడ్పీటీసీ - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన వార్డు సభ్యుడు మాధురి ప్రశాంత్‌తో పాటు నలభై కుటుంబాలు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశాల మేరకు చేరినట్లు మండల శాఖ అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వేన్నాకుల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో పార్టీలో చేరిన వారికి మంగళవారం కండువాలు కప్పి స్వాగతించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నియోజకవర్గంలో అభివృద్ధి వైపు నడవడానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో వార్డ్ మెంబర్‌తో పాటు 40 కుటుంబాలను ప్రజలకు కండువాలు కప్పి స్వాగతించే కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలిపారు. మా శ్రీరామగిరి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అన్ని రంగాలుగా అభివృద్ధి పరచాలని వార్డు సభ్యుడు మాధవ ప్రశాంత్ కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, స్థానికఅధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీ ఆదూరి సువాసి,ని కలదర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర



ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 26న అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేసి, పాదయాత్ర చేపట్టాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ ను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, తక్షణమే రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల్లా పని చేయాలన్నారు. అనంతరం పోచంపల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల నరేష్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు రసాల కొమురయ్య తెలిపారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, బీసీసెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ పాషా, నాయకులు పూర్ణచందర్, వేణు, సతీష్, సోమన్న, రాంబాబు, వెంకన్న, ఇస్లావత్ రవి, వేముల రఘు, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన చిలుక యశోద (58) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ సహకారంతో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి 2 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. కార్యక్ర మంలో వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, నాయకులు చిలుక బిక్షం, చిలుక సిద్ధు, సుంకరి ఏసయ్య, చిలుక మహేష్,చెరుకు యాకయ్య,ఓరుగంటి మహేష్, సురేష్, సందీప్, శ్యామ్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



బీసీల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చెయ్యాలి

ఎనిమిదేండ్ల పాలనలో బీసీలకు ఒరిగిందేంటి-అరకొర బడ్జెట్ నిధులు ఏమైనట్లు-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఖమ్మం బీఆరెస్ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చెయ్యాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణ సాధించుకొని ఎనిమిదేండ్లు గడిచినా బడుగుబలహీన వర్గాల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం బీసీల అభివృద్ధికి చేయూతనియ్యకుండా రాజ్యాంగ విలువల్ని తుంగలో తొక్కుతోందని ఆగ్రహం వెళ్లగక్కారు. కులాలవారీగా విభజిస్తూ గొర్రెలూ బర్రెలూ ఇచ్చి ఇదే బీసీల అభివృద్ధి అంటూ జబ్బలు చరుచుకోవడం పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ప్రతియేటా బీసీలకు కేటాయిస్తున్న నిధులు ఏమయ్యాయో..? ఎక్కడ ఖర్చుపెట్టారో..? చెప్పాలని ప్రశ్నించారు. ఈ ఎనిమిదేండ్ల కాలంలో సుమారు యాభైవేల కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరగగా నయాపైసా ఖర్చు చేయలేదన్నారు. ఈనిధులతో పాటు బీసీల సంక్షేమం అంతా పేపర్ల మీదనే ఉందన్నారు. సమాజంలో సగానికిపైగా ఉన్న బీసీలకు విద్యార్థులకు సరిపడా బీసీ గురుకులాలు, పాఠశాలలు ఏర్పాటుకాలేదన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్లు పూర్తిస్థాయిలో విడుదల కావడం లేదన్నారు. చదువుకున్న యువతకు బీసీ బంధు, లోన్ల ఊసే లేదన్నారు. బీహార్ తరహాలో బీసీ జనగణన చేసి బీసీలపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. విద్యార్థులు మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో బీసీలు తమ హక్కుల కోసం నినదించి నినదించి గొంతులో తడారి పోయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదన్నారు. విద్య, వైద్య, రాజకీయ, ఉద్యోగ పదోన్నతుల్లో బీసీలు తీవ్ర అసమానతలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇరవై వేల కోట్లతో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు డిమాండ్‌ను ప్రభుత్వం బుట్టదాకలు చేసిందన్నారు.



నూటా పందొమ్మిది బీసీ కులాల్లో అత్యధికులు ఈదేశంలో ఏ వర్గాలు బ్రతకలేనంతగా దుర్భర స్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో బీసీలు అనే మధ్యతరగతి జీవులు ఉన్నారనే సోయి ప్రభుత్వాలు ఎప్పుడో మర్చి పోయాయన్నారు.

ఎప్పటికప్పుడు బీసీల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ఓటుబ్యాంకు ఎక్కువున్న కులాల మోచేతులకు బెల్లం రాస్తూ ఓట్లు రాబట్టుకుంటున్నారని అన్నారు. బీసీ మేధావులు, యువత, రాజకీయ నాయకులు చేయిచేయి కలిపి బీసీ హక్కులకై సమరశంఖం పూరించాలని పిలుపు నిచ్చారు. రేపటి బీఆర్ఎస్ సభలో బీసీల అభివృద్ధిపై కేటాయించిన నిధుల విషయంలో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.



అధికారులు వెంటనే స్పందించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై అధికారులు వెంటనే స్పందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం గుండెబోయిన రాజు అధ్యతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సోమయ్య మాట్లాడుతూ సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు కలిసి సుమారు 25 లక్షల ఫ్రాడ్ జరిగినట్టు సంబంధిత అధికారులకు వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, పిఆర్ ఏఈ కలిసి దొంగ బిల్లులు సష్టించి 25 లక్షలు అవినీతి చేసినట్టు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిధులు గ్రామానికి సక్రమంగా ఉపయోగించుకోకుండా, అందరూ కలిసి గ్రామ నిధులు తిన్నట్లు తెలియజేశారు. అవినీతిపై అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజాసంఘాలను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కాటా సుధాకర్, ఎండి షబాన, యాతం సమ్మయ్య, ఎస్కే ఎగ్బాల్, వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు అధిక సంఖ్యలో తరలిరండి

ఎంపీపీ వొలం చంద్రమోహన్,ధన్నసరి సర్పంచ్ శ్రీ వాణి- రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని సబ్‌స్టేషన్ తండా, దన్నసరిలో పర్యటించిన ఎంపీపీ వొలం చంద్రమోహన్‌ఖమ్మం నగరంలో ఈనెల 18న జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాల్సిందిగా కేసముద్రం ఎంపీపీ వొలం చంద్రమోహన్ గులాబీ శ్రేణులు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా తీర్చిదిద్దిన కేసీఆర్ వైపు యావత్ దేశ ప్రజలు చూస్తున్నారని, వారి సమర్థ నాయకత్వంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నారన్నారు. కేరళ, పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్య మంత్రులు విజయన్, భగవంత్ సింగ్ మాన్, అరవింద్ కేజ్రీవాల్, ఎస్పీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, సీపీఐ, సీపీఎం అగ్ర నాయకులు హాజరయ్యే ఈ సభ ద్వారా కేసీఆర్ దేశానికి గొప్ప సందేశం ఇవ్వనున్నారని చెప్పారు. ఈ చారిత్రాత్మకమైన సభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఆయన గులాబీ శ్రేణులు,పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి చేశారు.





బీజేపీ, బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడండి

కార్యకర్తగా పనిచేస్తా... పదవి ముఖ్యం కాదు... డీసీసీ జనగాం జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, సింగపురం ఇందిర

నవతెలంగాణ-రఘునాథపల్లి

కేంద్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి అవినీతి పాలనకు చరమగీతం పాడాలని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించాలని జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా పిలుపునిచ్చారు. మంగళవారం ఏఎస్ఆర్ గార్డెన్‌లో మండల కాంగ్రెస్ కమిటీ కార్యకర్తల సమావేశం జరిగింది. పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ మతతత్వాన్ని ప్రోత్సహిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన చేస్తూ రాష్ట్రం అప్పుల పాలు చేశారని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడే ముందు 90 వేల కోట్ల అప్పులు ఉంటే ప్రస్తుతం ఐదు లక్షల కోట్ల వరకు పెరిగిందని అన్నారు. పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఈనెల 26న పిసిసి రథసారథి రేవంత్ రెడ్డి చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐసిసి పిసిసి ఆదేశాల మేరకు త్వరలోనే నూతన కమిటీలకు స్వీకారం చుట్టనున్నట్లు వారు వివరించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేద్దాం గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని వారు కోరారు. దేశంలో రాష్ట్రంలో సుస్థినిత పాలన అందించే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని వారు వివరించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలని వారు కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో చేపట్టిన పాదయాత్రకు విశేష స్పందన లభించిందని అదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి చేపట్టనున్నట్లు వివరించారు. ప్రజా జీవితంలో కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటానని పదవులు ముఖ్యం కాదని తెలిపారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఇందిర గాంధీ చివరి వరకు రక్తం బొట్టు వరకు పోరాటం చేశారని, రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తు కోసం యువకులే ముఖ్యంగా భావించారని అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రైతులకు పెద్దపీట వేశారని వారు అన్నారు. రాజకీయాల్లో పదవులు ముఖ్యం కాదని ప్రజల అభిమానమే ముఖ్యమని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అమూర్తారావు. చేపూరి వినోద్ కుమార్. ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, గాదె మహేందర్‌రెడ్డి, రమేష్, రవి, ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కడియంను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండ లోని నివాసంలో మాజీ ముఖ్య మంత్రి వర్యులు ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ని మంగళవారం మర్యాద పూర్వకంగా బీఆర్ఎస్ నాయకులు కలసి పుష్పగుచ్చాలు అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో చిట్ల భూపాల్ రెడ్డి, వంగ నాగరాజు, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చౌదరిపల్లి విజయ్ భాస్కర్,దుంబాల భాస్కర్ రెడ్డి,దుసారి సోమ నర్సయ్య, బండ చంద్రమౌళి, గొరిగే మదర్,కొమ్మరాజుల నర్సింహులు, రాగం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు.మంగళవారం ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు ఇటీవల మంజూరు కాబడిన రోడ్ల అభివృద్ధి పనులను సర్పంచ్‌లు పూర్తి చేయవలసిందిగా అదేశించిన తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు తాటికొండ రాజయ్య నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, హైదరాబాద్‌లో రాజయ్య ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్, గండి మంగమ్మ యాదగిరి, గోలి రాజు, తీగల సిద్దు గౌడ్, ఎర్ర సోమలక్ష్మి కుమార్ ఉన్నారు.

బీజేపిని నిలువరించే సత్తా బీఆర్ఎస్‌కే ఉంది

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తాము తప్ప దేశానికి మరే ప్రత్యామ్నాయం లేదని విర్రవీగుతున్న బీజేపిని నిలువరించే సత్తా బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నదని తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖమ్మంలో నిర్వహించేభారత రాష్ట్ర సమితి భారీ బహిరంగ సభ విజయవంతానికి నియోజక వర్గ ముఖ్య నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్వి(భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం) నియోజకవర్గ ఇంచార్జీ లకావత్ చిరంజీవి, మండల అధ్యక్షుడు బొంకూరి మహేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్వి 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఖమ్మం సభనుద్దేశించి పలు సూచనలు, సలహాలు అందించి మాట్లాడారు. దేశ సమాజాన్ని కుల, మతాల పేరిట విచ్ఛిన్నం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. మోడీ సర్కారును ఓడించేందుకు సీఎం కేసీఆర్ జాతీయ స్థాయిలో భారత రాష్ట్ర సమితిని స్థాపించారని అన్నారు. రానున్న రోజుల్లో కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కీలకంగా మారనుందని, అందరూ సహకరించాలని కోరారు. తెలంగాణా రాష్ట్రంలోని అభివద్ధి, సంక్షేమ పథకాలను చూసి, ఇతర ఇతర రాష్ట్రాలకు చెందిన పలువురు భారీ స్థాయిలో కేసీఆర్ నాయకత్వాన్ని, బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. దేశాభివద్ధి సూచిలో మన రాష్ట్రమే అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఖమ్మం సభకు నియోజక వర్గ వ్యాప్తంగా 5వందల మందిని తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు,



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్, హనుమకొండ
5
బుధవారం 18 జనవరి 2023

జనార్ధన్‌కు జాతీయ స్థాయి వివేకానంద అవార్డు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన జూనియర్ కళాశాల గెజిటెడ్ లైబ్రేరియన్ గా పనిచేస్తున్న కందగట్ల జనార్ధన్ సాహితి రంగంలో చేస్తున్న సామాజిక సేవలనుగుర్తించి జాతీయస్థాయి వివేకానంద అవార్డును అందజేశారు. శ్రీలంబోదర కల్చరల్ అకాడమీ స్వామి వివేకానంద 161 వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో జనార్ధన్ కు అవార్డును అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ జాతీయస్థాయి అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, సాహితీరంగంలో సామాజిక చైతన్యం కోసం తన కలం, గళం పనిచేస్తుందని తెలిపారు. జాతీయస్థాయి అవార్డు అందుకున్న జనార్ధన్‌ను సాహితీవేత్తలు, కళాకారులు అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మల్లికుదుర్లలో 2006-07 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు కూడా విద్యార్థిదశలో ఉన్న ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకొని విద్యార్థులతో కలిసి ఆటపాటలతో చిందులు వేసి ఉత్సాహపరిచారు. అనంతరం ఉపాధ్యాయులు విజయభారతి, శాంతయ్య, రామ్మోహన్, తిరుపతిరెడ్డి, శ్యాంసుందర్, శరబంధం, లలిత, అరుణ,కిష్టయ్య, మల్లన్న, విజేందర్ రెడ్డి లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

ఖమ్మం సభకు పార్టీ కార్యకర్తలు తరలిరావాలి



నవతెలంగాణ-రాయపర్తి

ఖమ్మంలో నేడు జరగనున్న బీఆర్ఎస్ పార్టీ తొలి ఆవిర్భావ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పెద్దసంఖ్యలో తరలి రావాలని వరంగల్ మేయర్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి వచ్చే నాయకులకు బీఆర్ఎస్ జన ప్రభంజనాన్ని చూపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే విధంగా బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. రాయపర్తి మండలవ్యాప్తంగా పార్టీకార్యకర్తలు స్వచ్ఛందగా సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మునవాత్ నరసింహనాయక్, ఎంపీపీలు నల్లా నాగిరెడ్డి, జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సీసెల్ అధ్యక్షుడు గారె నర్సయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజునాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, మండల సహాయ కార్యదర్శి ఔడిశెట్టి రామరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ.ఉస్మాన్, వల్లపు వెంకటేశ్వర్లు, నాయకులు పతంగి నర్సయ్య, ముద్రబోయిన సుధాకర్, చందు రాము, భాషబోయిన సుధాకర్, అక్బర్, పోగులకొండ వేణు, మైస వెంకటేశం, సంకినేని ఎల్లస్వామి, సింహాద్రి, సంతోష్, ఐత రవి పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు సకాలంలో ఇంటి, నల్లా పన్నులు చెల్లించి గ్రామ అభివద్ధికి సహకరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ అన్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం స్థానిక సర్పంచ్ కందగట్ల రవి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. వీధి దీపాల నిర్వహణ, త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రాజేశ్వరరావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

నవతెలంగాణ-చెన్నారావుపేట

కష్టజీవుల హక్కుల కోసం పీడిత ప్రజల పక్షాన పోరాడిన దీనశాలి మాజీ ఎంపీపీ అర్చన పెల్లి రాజేశ్వరరావు మృతి సహకార సంఘాలు, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు అని ఎంసీపీఐయూ మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాజేశ్వరరావు ప్రజల సమస్యల పరిష్కారానికై అనునిత్యం శ్రమించేవారన్నారు. అసమానతలు లేని రాజ్యం రావాలని ప్రజలందరూ సమానంగా జీవించాలని సహకార సంఘాలు పొదుపు సంఘాలు ప్రజలకు ఎంతో అవసరమని వాటిని స్థాపించారు. ఈనె 19న కామ్రేడ్ అర్షణపెల్లి రాజేశ్వరరావు సంతాప సభ ముగ్ధంపురంలోని శ్రీరామ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం పార్టీ నాయకులు ప్రజలు కళాకారులు ఉద్యమ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ రహమతుల్లా



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పట్టణం విష్ణుపురికి చెందిన మహమ్మద్ రహమతుల్లాను తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. మహమ్మద్ రహమతుల్లా ఎన్ఎస్‌యుఐ లో గత ఆరేళ్లుగా విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని, రాష్ట్ర యువకుల సమైక్యతకు చేస్తున్న కృషికి గుర్తింపుగా తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ రహమతుల్లాను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నేషనల్ ఇంచార్జి కృష్ణఅల్లవరు, యూత్ కాంగ్రెస్ నేషనల్ ప్రెసిడెంట్ బీవీ శ్రీనివాస్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిలు సుర్భిద్వివేది, తెలంగాణ రాష్ట్రయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు క్రమశిక్షణ గల కార్యకర్తగా ముందుకు వెళ్తానన్నారు.

మిరప పంట క్షేత్ర సందర్శన

నవతెలంగాణ-చెన్నారావుపేట

యూనిసెం అగ్రిటెక్ బెంగళూరు యుఎస్ఎం మల్లిక మిరప రకం, నల్ల తెగులు తట్టుకొని, కాయ సైజు కలరు దగ్గరగా కాపు ఉంటుందని ఏరియా మేనేజర్ రాంబాబు తెలిపారు. మంగళ వారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు ఇదగని అశోక్, ఎకరంలో ఇదే కంపెనీకి చెందిన మిర్చి పంటను కంపెనీ డీలర్ నర్సంపేట వెంకటేశ్వర ఏజెన్సీస్ తొగర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు ప్రదర్శన క్షేత్రంను నిర్వహించారు.

అనంతరం చుట్టుపక్కల గ్రామాల నుండి 250 మంది రైతులు పాల్గొని శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా పంటను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బోడ రవి, అశోక్, ఉమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న సీఎం

- కేంద్రం, రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే
- దళితులకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్
- మాజీ మంత్రి గుండె విజయరామారావు



నవతెలంగాణ-పరకాల

మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ సీఎం కేసీఆర్ కాలం వెల్లదీస్తూ ప్రజలకిచ్చిన హమీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని బీజేపీ నాయకులు, మాజీ మంత్రి గుండెం విజయరామారావు విమర్శించారు. పరకాల పట్టణంలోని అమరవీరధామంలో మంగళవారం రోజు బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రి విజయరామారావు, పరకాల మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు మొలుగూరు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ తెలంగాణ సాధించేందుకు అహర్నిశలు కషి చేసిన వారందరినీ దూరం పెట్టి కెసిఆర్ తన సొంత ప్రయోజనాల కోసమే కృషి చేస్తున్నాడని, తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు ఉంటయని అని చెప్పి తెలంగాణ యువతను ఆశల పల్లకిలో ఊరేగించారన్నారు. అరిచేతిపై వైకుంఠ స్వర్గం చూపి ప్రజలను మభ్యపెట్టి తెలంగాణను అప్పుల పాలు చేస్తున్నాడని, ప్రతి ఒక్క వర్గాన్ని అణచివేతకు గురి చేస్తూ అందులో భాగంగా దళిత బంధు అంటూ ఎమ్మెల్యే పంచాంన ఉన్న వారికే ఇస్తూ అసలైన దళితులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మొలుగురు బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నిటిని కెసిఆర్ తమ ప్రభుత్వం పెట్టిందని ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని అన్నారు.

తెలంగాణ కోసం ఎంతో మంది యువకులు బలిదానాలు చేసుకుంటే వచ్చిన తెలంగాణలో తన స్వార్ధ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని అన్నారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్‌లని, పెన్షన్లు, రేషన్ కార్డులు, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చేసిన వాగ్దానాలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఒక పోలీస్ శాఖ తప్పమిగతా ఉద్యోగాలు ఏవి వేయలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం లేదన్నారు, బీజేపీపక్షాన ప్రతి దళిత కాలనీలో దళితులకు ప్రతి ఇంటికి 10 లక్షల దళిత బంధు ఇచ్చేదాకా ఫ్లెక్సీలు కట్టి వారికి దళిత బంధు వచ్చేదాకా బిజెపి ప్రభుత్వం వారి తరపున పోరాడుతుందని అన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల నియోజకవర్గంలో ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళితబంధు ఇచ్చి ఎన్నికలలో ఓటు అడిగేందుకు రావాలని లేని పక్షంలో నిన్ను ప్రజలు నమ్మరని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్, బిజెపి రాష్ట్ర దళిత మోర్చా కన్వీనర్ కొప్పు భాష, మేకల రాజవీరు, ఎర్రంరామన్న, కాచం గురు ప్రసాద్, పరకాల పట్టణ కౌన్సిలర్లు ఆర్పీ జంతిలాల్, కొలనుపాక భద్రయ్య, పట్టణఅధ్యక్షులు మార్త బిక్షపతి, నాయకులు గాజులు నిరంజన్, సంఘ పురుషోత్తం, బిజెపి పరకాల మండల అధ్యక్షులు పుట్ట రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఒగ్లాపూర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం



నవతెలంగాణ-దామెర

ఒగ్లాపూర్ సర్వే నెం.128 లోని చెరువు శిఖం భూమి 32 ఎకరాలలో పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని జెండాలు పాతి సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి బిక్షపతి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు కావాలని గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నామని అన్నారు. పేదలకుఇండ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలు అమలు కాలేదని అన్నారు. సమాజంలో పేదలుగౌరవ స్థానంలో బతకాలనే ఉద్దేశంతో మండలంలోని ఓగులాపూర్‌లో ఇళ్ల స్థలాలు లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్న క్రమంలో భూ పోరాటం నిర్వహించడం జరిగిందన్నారు .

ఇండ్ల స్థలాల కోసం అధికారుల చుట్టూ ప్రజా ప్రతినిధుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన కూడా చలనం లేనందున సిపిఐ నిర్వహించే భూ పోరాటంలో వందలాది మంది పాల్గొంటున్నారని అన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేదలకు ఇండ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా పేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు కట్టించేందుకు నిధులను కేటాయించకపోవడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని పేర్కొన్నారు.

ఒక ప్రక్క ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్న కబ్జాదారుల చేతుల్లో ఉన్నప్పటికీ వారిపైనా చర్యలు తీసుకోవడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని అన్నారు. నిరుపేదలు అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా సమితి సభ్యులు కొట్టేపాక రవి, నరసయ్య, మాలోతు మంగా, సాంబయ్య పోచయ్య, రవికుమార్ శివకుమార్, రాజ్‌కుమార్,అనూష, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల వేధింపులపై పోరాడాలి : కేవీపీఎస్



నవతెలంగాణ- మట్టెవాడ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల మతోన్మాదాల కుట్రకు బలైఏడేళ్ల అవుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అన్నారు. రంగసాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాదులకు బలైనా వేముల రోహిత్ ఏడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన రోహిత్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రోహిత్‌కి అతని నెలవారీ ఫెలోషిప్ రూ. 25వేలు చెల్లించడం నిలిపివేసి దళిత విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసి బిజెపి ప్రభుత్వం కుట్ర చేసిందని ఆ సందర్భంలో దళిత విద్యార్థులకు ఫెలోషిప్లను వైస్ ఛాన్సర్ నిలిపి వేయడాన్ని నిరసిస్తూ వివిధ రూపాల్లో వేముల రోహిత్ నిరసనలు చేపట్టగా యూనివర్సిటీలో సస్పెన్షన్ చేయడం జరిగిందని అది తట్టుకోలేక తీవ్ర మానసిక వేదనకు గురై వేముల రోహిత్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. అది మరువక ముందే హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో కులతత్వ అతివాద దేశ వ్యతిరేక రాజకీయాల విధానంగా మారిందని దళిత విద్యార్థుల సమస్యలపై మాట్లాడకుండా గొంతు నొక్కే కుట్రలను చేస్తున్నారన్నారు. ఐదుగురు విద్యార్థుల ఫెలోషిప్‌లు విడుదల చేయాలని కోరితే దళిత విద్యా ర్థులను వేధిస్తున్నారన్నారు. దళిత విద్యార్థుల వేధింపులను అరికట్టాలంటే రోహిత్ వేముల పోరాట స్ఫూర్తితో మనువాదం మతోన్మాదం బిజెపిపై వ్యతి రేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఏరియా కార్యదర్శి ఊసిల్ల కుమార్, అధ్యక్షులు జన్ను భరత్, ఉపాధ్యాయులు సింగారపు ప్రకాష్, సహాయ కార్యదర్శి చిట్యాల మౌనిక, జన్మ ప్రవీణ్, మైదం సంజీవ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగుకు సర్వం సిద్ధం : డిఎంహెచ్ఓ మధుసూదన్

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించడానికి సౌకర్యాలు సర్వం సిద్ధంగా ఉన్నాయని ఇంచార్జి డిఎంహెచ్ఓ మధుసూదన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేసే భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మనిషి శరీరంలో అత్యంత సున్నితమైనవి, ముఖ్యమైనవి కళ్ళు అని వ్యాఖ్యానించారు. కనుకనే రాష్ట్ర ప్రభుత్వం కంటి సమస్యలను రూపుమాపడానికి, దీర్ఘకాలిక కంటి సమస్యలను పరిష్కరించడానికి కంటి వెలుగు శిబిరాలు ఎంతగానో ప్రజలకు ఉపయోగపడతాయన్నారు. కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనతో పాటు ఎంపిఓ తుల రాంమ్మోహన్, సర్పంచ్ గారె నర్సయ్య, డాక్టర్ వెంకటేష్, ఎంపీటీసీలు బిల్లా రాధికసుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, నాయకులు తౌడిశెట్టి రామారావు, ముద్రబోయిన సుధాకర్, పొగుకొండ వేణు, చందు రాము, ఎండి అక్బర్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రాష్ట్రంలో ఎవరు కూడా దష్టిలోపంతో ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో జనవరి 19 నుండి ప్రారంభం కానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో కూచన ప్రకాష్, పిలుపునిచ్చారు. మంగళవారం ఎంపి డిఓ కార్యాలయం రైతు వేదిక భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మారుతున్న కాలం ఆహారపు అలవాట్లు అనారోగ్యం కారణంగా అనేక మంది రోగాల పాలవుతున్నారని అన్నారు. వంద రోజులపాటు ప్రతి పల్లెలో జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేసి కంటి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, సిబ్బందిని కోరారు.



ఈ కార్యక్రమంలో ఎంఓ డాక్టర్ సరోజ, డాక్టర్ సుమన్, కెవి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కైలాస రథాలను ఏర్పాటు చేయాలని సీఎంకు లేఖ

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి కైలాసరథం ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగతి యువత రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తెలంగాణ జాగతి యువత ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టు ద్వారా లేఖను పంపించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలో వ్యక్తులు చనిపోయినప్పుడు పాడెను మోసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణాలు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించారని, అలాగే కైలాసరథం లను కూడా ఏర్పాటు చేయాలని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో టిజేవై జిల్లా నాయకులు నూనేటి కుమారస్వామి, భైరి ప్రసాద్‌రెడ్డి, వైద్యుల శ్రావణ్ రెడ్డి, ధైనంపల్లి శివ పాల్గొన్నారు.

ఆరె సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో ఆరే కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐక్యత కోసం సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ఖండేరావు ఆరెకులస్తులకు సూచించారు. అనంతరం ఆర్య సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను జిల్లా ఉపాధ్యక్షులు ఖండేరావు అలాగే ఆర్య సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరికెల కిషన్ రావు, వంకేరాజు, లోకటి నగేష్, పేరువాల శరత్ బాబు, అల్లే భూపతి, అల్లే రామారావు, అల్లే తిరుపతి, పేరువాల భాస్కరరావు, పేరువాల రత్నాకర్ రావు, బాలకిషన్ రావు, దౌల్తా బాజీ బాబురావు, రాజు,మోర్తాల రాజు, గురుజాల సాంబశివరావు, సంతోష్. గురుజాల తిరుపతి, దుమాల రాజేందర్ నర్సింగరావు,అల్లే రమేష్, గ్రామస్తులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

దళిత బంధు పారదర్శకంగా అమలు చేయాలి

టీఎస్ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పారదర్శకంగా అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేష్ కన్నా డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో దండోరా మహాధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఒకే ఎరి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని రూపొందించిందని అందుకే ఎమ్మార్పీఎస్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడే సమర్థించి ఆహ్వానించిందని అన్నారు. దళిత బంధు పథకం ఎమ్మెల్యేల ఇంటి పథకంగా మారిందని దళిత బంధు పథకంలో పైరవీకారులు దళారులు ఎక్కువయ్యారని ఒక యూనిట్‌కు రూ.2లక్షలలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు కోసం స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 14న దండోరా మహాధర్నా కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సాధూరు వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి,రాష్ట్ర నాయకులు వాస్కుల దేవేందర్,బొంకూరి భద్రయ్య సాతుర్ కోమల సిలువేరు సుధాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు సుమన్ కుమార్ జిల్లా కార్యదర్శి పోగుల రాకేష్ ఉపాధ్యక్షులు గోల్కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి వెలుగులో ప్రతీఒక్కరు భాగస్వాములుకావాలి

జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



నవతెలంగాణ-నల్లబెల్లి

సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ద స్వప్న అన్నారు. మండల కేంద్రంలో జీపీ ఆవరణంలో సర్పంచ్ నానబోయిన రాజారం ఆధ్వర్యంలో మంగళవారం కంటివెలుగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా నల్లబెల్లి జెడ్పీటీసీ పెద్ది స్వప్న,ఎంపీపీ ఉడుగుల సునీత పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని ప్రతిగ్రామంలో బుధవారం నుండి రెండవ విడత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతిఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. కంటి పరీక్షలలో ఏవైనా శాస్త్ర చికిత్స అవసరమైతే నర్సంపేట హాస్పటల్లో చేయించే విధంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి పిహెచ్సి వైద్య అధికారి ఆచార్య, నవీన్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీటీసీ జన్ను జయరావు, మండల స్పెషల్ ఆఫీసర్ జహీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, మండల టిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఉడుగుల ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ మురళీధర్, వార్డు సభ్యులు ఉడుత వినోద వీరన్న, వేల్పుల రవి, పరికి నవీన్, మహేందర్, సంబంధిత అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మేకల రఘుపతి మృతి పార్టీకి తీరని లోటు



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

సిపిఎం సీనియర్ జి ల్లా నాయకులు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, సౌత్ మండల అధ్యక్షులు మేకల రఘుపతి మరణం పార్టీకి తీరనిలోటని సీపీఎం జి ల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, జిల్లాకమిటీ సభ్యు లు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. సోమవారం రోడ్డు ప్రమాదంలో మతి చెందిన రఘుపతి అంత్యక్రియలు వారి స్వగ్రామైన ఇల్లంతకుంట మండలం శ్రీరాముల పల్లెలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సౌత్ మండలంలో పార్టీని విస్తరించడంలో రఘుపతి కీలక పాత్ర మరువలేనిదన్నారు. అనేకకష్టాలు వచ్చినప్పటికీ కడదాకా ఎర్ర జెండాని నమ్ముకొని ఉన్నారన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినప్పటికీ వారికి అండగా ఉంటూ పార్టీ కోసం ప్రజల కోసం పని చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. హన్మకొండ సౌత్ మండలంలో అనేక విషయాల్లో సేవలు చేసి, పార్టీలో అంకిత భావంతో పనిచేసిన కార్యకర్త రఘుపతి అని నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ సౌత్ మండల కమిటీ సభ్యులు దూడపాక రాజేందర్, అలకుంట్ల యకయ్య, నోముల కిషోర్, ఎన్నాం వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల మల్లయ్య, బొల్లారం సంపత్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

గుడి స్థలాన్ని కాపాడండి



నవతెలంగాణ-కాశిబుగ్గ

14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్‌నగర్‌లో గుడి స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ కాలనీకి చెందిన కొంతమంది యువకులు మంగళవారం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఎస్సార్ నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం సందర్భంగా కొంత భూమి మిగులగా ఆ భూమిని కొంతమంది నాయకులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని యువకులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో యువకులు వారు శాంతించారు.

తవ్వారు... వదిలేసారు...

ప్రమాద హెచ్చరికలు తూచ్ - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో సాక్షాత్తు తహశీల్దారు కార్యాలయం ముందు శ్రీవెంకటేశ్వ ర కాలనీ ప్రధాన రహదారి పక్కనే ఫైబర్ కేబుల్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా తవ్విపదిలేసిన గుంత కాలనీ వాసులకు ప్రాణ సంకటంగా మారింది. ప్రతి రోజు ఈ రహదారి గుండా పాఠశాలలకు వెళ్లే చిన్నచిన్న పిల్లలు రాకపోకలు సాగిస్తున్నా సంబందిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రాణసంకటంగా ఉందని తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు కాలనీపక్కనే ఎటువంటి ప్రమాద హెచ్చరికలు, జాగ్రత్తలు తీసుకోకుండానే తవ్వి వదిలేసిన గుంతను సత్వరమే పూడ్చివేసి ప్రాణాపాయం జరగకముందే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రం జయగిరి రోడ్ డీఎస్‌కేగార్డెన్స్‌లో 2000-01 బ్యాచ్ మహాత్మగాంధీ విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సభ్యులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేదాసి వెంకటేశ్వర్లు, మారం నరేందర్, కందుకూరి సంతోష్, సయ్యద్ అమ్జద్, వేణుగోపాల్, దాడిసుధాకర్, గోరంట్ల అరుణ, కరుణశ్రీ, విద్యార్థి ఆర్గనైజషన్ కమిటీ మిత్రులు చెన్నూరి శ్రీకాంత్, తోట కన్నయ్య, శీలంతిరుపతి, పప్పులప్రవీణ్, సరిత, సవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం అందించడం అభినందనీయం

నవతెలంగాణ-హన్మకొండ

సంక్రాంతి సెలవుల ప్రకటన వల్ల పేద బస్తీ వాసుల పిల్లలకు మధ్యాహ్న భోజన సమస్య ఏర్పడటం వల్ల దాతలు ముందుకు వచ్చి ఆహారం అందజేయడం అభినందనీయం అని ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ సుజిత్ నగర్ బస్తీ సంచార జాతి కుటుంబాలకు బాలచంద్ నందిరాం గార్ల జ్ఞాపకార్థం బాలచంద్ శంకర్‌దాస్ లీలావతి బస్తీసంచా బస్తీ సంచారజాతి కుటుంబాలకు మధ్యాహ్న భోజనం అందజేశారు. మూడు రోజులుగా సెలవులు రావడంతో సంచార జాతిపిల్లలకు మధ్యాహ్న భోజనం ఇబ్బంది అవుతుందని ప్రేరణ ఫౌండేషన్ అభ్యర్థించగా ఈ కార్యక్రమం సూచిత్ నగర్ బస్తి బడి పిల్లలకు తల్లిదండ్రులకు మధ్దన్న భోజనంఅందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి అభినందించారు.

సనాతన ధర్మాన్ని ప్రతిబింబించే రచనలు కావాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సనాతన ధర్మాన్ని ప్రతిబింబించే విధంగా రచనలు కావాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ, హనుమకొండ జిల్లా విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ మాత సంఘం కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ అన్నారు. ఇటీవల రచయిత చొల్లేటి కష్ణమాచార్యులు రచించిన కాల్పనిక సాహిత్యంగా వెలువడిన ఆచార్య నాగార్జున విశ్వబ్రహ్మ చారిత్రాత్మక నవల ఆవిష్కరణ జరిగిన సంధర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాత సంఘం అధ్యక్షులు అలుగోజు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో హనుమకొండ సంఘ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణవంక సదానందం, శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి, కట్కోజ్వల సత్యనారాయణ, గజ్జెల చక్రపాణి, కందుకూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మత ఉన్మాదుల వేధింపులే రోహిత్ వేముల ఆత్మహత్య

వర్ధంతి సభలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం



నవతెలంగాణ-జనగామ

మతోన్మాదుల కుట్రలకు హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జనగామజిల్లా అధ్యక్షుడు తుటి దేవదానం అన్నారు. జనగామ జిల్లాకార్యాలయంలో రోహిత్ వేముల ఏడవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోహిత్ వేముల హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో భారతీయ పీహెచ్డీ స్కాలర్ జూలై 2015 నుండి, విశ్వవిద్యాలయం రోహిత్‌కి అతని నెలవారీ ఫెలోషిప్ 25,000 వేలు చెల్లించడం నిలిపివేసి దళిత విద్యార్థులను ఉన్నత చదువుల నుండి దూరం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు. యూనివర్సిటీలోని దళిత విద్యార్థులకు రావాల్సిన ఫెలోషిపులను వైస్ ఛాన్సలర్ నిలిపివేయడానికి నిరసిస్తూ వివిధ రూపాల్లో నిరసన చేపట్టినందుకు రోహిత్ వేముల పైన యూనివర్సిటీలో సస్పెన్షన్ చేయడం జరిగింది. యూనివర్సిటీలో అంబేద్కర్, పెరియార్, పూలే, వంటి మహనీయుల స్ఫూర్తితో రోహిత్ వేముల ప్రశ్నించినందుకు బిజెపి నేతల ఒత్తిడితో వైస్ ఛాన్సలర్ అప్పారావు యూనివర్సిటీ నుంచి నలుగురు దళిత విద్యార్థులను వెలివేయడంతో క్యాంపస్‌లో వెలివాడను ఏర్పాటు చేసుకొని రోహిత్ వేముల న్యాయం కోసం ఫెలోషిప్‌లో విడుదల కోసం సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన చేపడితే ఆగస్ట్ 17న, బిజెపి ఎంపి, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ హెచ్ఆర్డి మంత్రికి లేఖ రాస్తూ చర్య తీసుకోవాలని, దేశ వ్యతిరేక రాజకీయాల డెన్‌గా మారిందని మాట్లాడడం దళిత విద్యార్థుల సమస్యలను మాట్లాడకుండా గొంతు నొక్కే కుట్ర చేశాడని విమర్శించారు. ఐదుగురు దళిత విద్యార్థులు ఫెలోషిప్ప విడుదల చేయాలని కోరితే కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండారు దత్తాత్రేయ దేశద్రోహులుగా చిత్రీకరించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థులను చదువులకు దూరం చేసి బయటికి నెట్టివేయాలని చూస్తున్నారని అన్నారు. దేశంలో దళిత విద్యార్థుల పట్ల వివక్షత ఉద్దేశపూర్వకంగా ఫెలోషిప్ల నిలిపివేత జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రోహిత్ వేముల పోరాట స్ఫూర్తితో మనువాదం మతోన్మాదంపై బిజెపి ప్రభుత్వం కాషాయపు విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, బొట్ల శ్రావణ్ కుమార్ వంగపల్లి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేద బిడ్డల విద్యకు చేయూత అవసరం




నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పేద బిడ్డల విద్యకు చేయూత అవసరమని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చెర్లపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 జీపిఏ సాధించిన ఎండి సమీరా అనే విద్యార్థికి మంగళవారం గ్రామంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ ప్రోత్సాహకం అందించారు. యూకేలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న కుమారుడు వాసే జన్మదిన సందర్భంగా శ్రీనివాస్ ఆర్థిక సాయం అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే పేదింటి బిడ్డలు మట్టిలో మాణిక్యాలని, వారిలో అనంతమైన ప్రతిభ సామర్థ్యాలు దాగి ఉంటాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే గ్రామీణ విద్యార్థులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు.ప్రభుత్వం పేదబిడ్డల విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాలగణపురం జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, బీఆర్స్ మండలఅధ్యక్షులు పసుమర్తి సీతారాములు,సర్పంచ్ సట్లనాగలక్ష్మి, మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, నాయకులు రాయిశెట్టి వెంకన్న, నలమాస ప్రమోద్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 18 వ తారీకు బుధవారం ఖమ్మంలో జరగనున్న భారత్ రాష్ట్ర సమితి మొదటి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రములోని పార్టీ కార్యాలయంలో ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా టి.ఎస్.ఎం.ఎస్.ఐ.డీ.సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భారత్ రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, మండల ఇంచార్జ్ మనోజ్ కుమార్, అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, భారత్ రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యకర్త మృతి


పరామర్శించిన సాదుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులుజటంగి లచ్చయ్య (75) గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం మల్యాల గ్రామంలో లచ్చయ్య మృతదేహాన్ని శ్రీనివాస్ బృందం సందర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చేపూరి గణేష్, ఎర్ర శీను, మహేందర్, ఆనంద్, ప్రజా సంఘాల నాయకులు, జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య, శీను, రఘువీరా తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో మృతి చెందిన మహమ్మద్ అలీ సాబ్ కుటుంబానికి కుటుంబానికి 50 కేజీల బియ్యం తోపాటు 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేసినట్లు న్యూ జనరేషన్ ఆఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు చిరా యాకాంతం గౌడ్, తాళ్ల మహిపాల్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం మృతి చెందిన అలీసాబు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు గ్రామంలో ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని ఆ సంస్థ ఆధ్వర్యంలో అందించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా వారి కుటుంబ స్థితిగతులను పరిశీలించి వారి సమస్యను తెలుసుకొని వెంటనే తన ఉదార స్వభావంతో కడుబీద కుటుంబంలో జీవన కొనసాగుతున్న ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని, తన ఉదార స్వభావాన్ని స్పందించి తను పెద్ద మనసు చేసుకున్న ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి ఆయన తాళ్ల మహిపాల్ రెడ్డి తన సొంత డబ్బులు 5000 రూపాయలను తక్షణమే అందించినట్లు తెలిపారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు పూర్తి భరోసా ఇచ్చినట్లు తెలిపారు. అవసరమైతే వారి సమస్య ఏదైనా ఉంటే పెద్దవారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబా మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డులో వడ్డెర కాలనీలో సంక్రాంతి పండుగ రోజు కౌన్సిలర్ మారినేని వెంకన్న ఆధ్వర్యంలో ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా చేశారు. సోమవారం వడ్డెర కాలనీలో త్రాగునీటి బోర్ మోటార్ కాలిపోవడంతో పండగ రోజు కాలనీవాసులు తాగునీరు లేకుండా పోయింది. కాలనీ పరిసరాల్లో మరో మోటర్ లేదు. దాంతో కాలనీవాసుల ఇబ్బందులు గ్రహించిన కాలనీ వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు మరినేని కిరణ్ స్వయంగా ట్రాక్టర్ టాంకర్ ద్వారా సొంత ఖర్చులతో ఇంటింటికీ తాగునీరు సరఫరా చేశారు. త్రాగునీటి బోరు మరమ్మత్తు చేసేంతవరకు తాగునీటి సరఫరా చేస్తానని ఈ సందర్భంగా కౌన్సిలర్ వెంకన్న తెలిపారు.

రిక్షా కార్మికులకు ఇండ్ల స్థలాలను అప్పగించాలి

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-జనగామ

రిక్షా కార్మికుల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాలను వారికి అప్పగించి నిర్మాణానికి రూ 3 లక్షలు మంజూరు చేయాలనిసిపిఎం జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. జనగామ పట్టణ సమీపంలో గత కాంగ్రెస్ పార్టీ హయాంలో రిక్షా కార్మికులకు కేటాయించిన ఇళ్ల స్థలాలలో సదుపాయాలు కల్పించకుండా కేటాయించిన ఇళ్లస్థలాలను ప్రస్తుతం వారి కుటుంబాలకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షవహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ జనగామ జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి వ్యాపార సముదాయాలు సరుకులను చేరవేయడంలో ప్రజలకు ప్రయాణ సౌలభ్యంలో కీలక పాత్ర పోషించిన రిక్షా కార్మికులు గత కాంగ్రెస్ ప్రభుత్వం 32 సంవత్సరాల క్రితం 142 మందికి హైదరాబాద్ వైపు వెళ్లే రైల్వేట్రాక్ అనుకొని బిల్లా దాఖల్ భూమి, మూడు ఎకరాల స్థలంలో మరియు 53/1 ధర్మకంచ, అంబేద్కర్ నగర్, సంజయ్ నగర్, ప్రాంతాలలో రిక్షా కార్మికులకు శామిల్ వర్కర్లకు రైస్ మిల్ మేస్త్రీలకు ఇండ్ల పట్టాలు ఇచ్చారని వారికి మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని వారన్నారు. రిక్షా కార్మికులు ఇచ్చిన బిలాధాకల్ భూమిని హానికరం ఉన్న కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై గతంలో స్థానిక తహసిల్దార్ దష్టికి పలుమార్లు తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ గారు స్పందించి రిక్షా కార్మికులకు శామిల్ కార్మికులకు మిల్ మేస్త్రీలకు ఇచ్చిన పట్టా సర్టిఫికెట్లను వారి స్థలాన్ని వారికి అప్పగించాలని, ఆ స్థలాల వద్ద మంచినీరు, కరెంటు, రోడ్ల వంటి సౌకర్యాలు కల్పించి వారి ని ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ భూక్య చందు నాయక్ పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకట మల్లయ్య, కళ్యాణ లింగం, పల్లెర్ల లలిత, గంగ రాబోయిన మల్లేష్ రాజ్ వలబోజు కళ్యాణ్, ఎండీ మునీర్, ఎండీ. యాకూబ్, ఆకుల శ్రీనివాస్, గాదరి నర్సయ్య, అంబటి శ్రీనివాస్, రంగు రాజేశ్వరి మజ్జిగ రామస్వామి, గైకొట్టి ముత్తయ్య, గాజుల యాదయ్య, బిక్షపతి, బీఎస్పీ నియోజవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్ మద్దతు తెలిపారు.

కంటి వెలుగు వైద్య శిబిరాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి

ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలి - వసతులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-దంతాలపల్లి

19 నుండి నిర్వహించనున్న రెండవవిడత కంటి వెలుగు కార్యక్రమానికి గుర్తించిన శిబిరాలలో ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం సౌకర్యాలుఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రంలోని పీహెచ్‌సిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరంలో వసతులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్య శిబిరానికి కంటి పరీక్షకోసం వచ్చేవారు ముందుగా విచారణ, సమాచార సేకరణ టేబుల్ నుండి మొదలుకొని కంటి వెలుగు వైద్యాధికారితో పరీక్ష చేయించుకోనే టేబుల్, యంత్ర పరికరం ద్వారా కంటిచూపు స్థాయిని తెలుసుకోవడం, అదేవిధంగా సైట్‌కు సంబంధించిన అద్దాల ద్వారా వారి కంటిచూపు సామర్థ్యాన్ని పరీక్షించుకోవడం, అనంతరం మందుల చీటీ తీసుకున్న తర్వాత కళ్లద్దాల పంపిణీ వంటి అన్ని టేబుల్‌లను తనిఖీ చేయడమే కాకుండా, వైద్య సిబ్బందితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కేంద్రానికి వచ్చిన ఒకరిద్దరి ఆధార్ కార్డు నంబర్ల ఆధారంగా కంటి వెలుగులో కంటి వైద్య పరీక్షల నిమిత్తం ప్రక్రియను దగ్గరుండి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలలో కంటి పరీక్ష వైద్య శిబిరాలలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఇది పూర్తిగా నిర్వాహకులపై ఆధారపడిందని తెలిపారు. అంతేకాక స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు.దీనివల్ల కంటి వెలుగు వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉందని ఆమె వెల్లడించారు. కంటి వెలుగు పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు వైద్యులు, ఏఎన్ఎంతో సహా ఆశ, అంగన్వాడి, సేర్ప్ సిబ్బంది తదితర కార్యకర్తలందరూ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు వైద్య శిబిరాలకు వచ్చే వారు తప్పని సరిగా ఆధార్,సెల్ ఫోన్ నంబర్‌తో సహా రావాలని కోరారు. డిప్యూటీ డిఎంహెచ్వో మురళీధర్, ఎంపీడీవో గోవిందరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి గారూ మీ అభివృద్ధి ఎక్కడ...?

అభివృద్ధికి నోచుకోని తొర్రూర్ రెవెన్యూ డివిజన్ కేంద్రం - తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక డిమాండ్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ కేంద్రంగా ఏర్పడిన తర్వాత అభివృద్ధికి నోచుకోలేదని, తొర్రూరు ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక మంత్రిగారు మీ అభివృద్ధి ఎక్కడ అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ప్రశ్నించింది. మంగళవారం స్థానిక లయన్స్ సేవా భవన్లో తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కార పోరాట వేదిక ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేదిక కన్వీనర్ తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో జిల్లా కేంద్రం తర్వాత పెద్ద కేంద్రంగా ఉన్న తొర్రూర్‌లో సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద రెవెన్యూ డివిజన్ కేంద్రంలో కనీసం వంద పడకల ఆసుపత్రి, ఆపరేషన్ థియేటర్, పోస్టుమార్టం సెంటర్‌లు నేటికీ ఏర్పాటు చేయలేదన్నారు. పోస్టుమార్టం గదిని నిర్మించినప్పటికీ దానిని నేటికీ ప్రారంభించలేనటువంటి దీనస్థితిలో పాలన ఉందని వారు ఎద్దేవా చేశారు. తొర్రూర్‌లో ప్రత్యేక బాలికల హైస్కూల్ ఏర్పాటు చేయాలని గత ఐదు సంవత్సరముల నుండి డిమాండ్ ఉన్నా అది అమలు కావటం లేదని అన్నారు. ఎస్‌టిఓ కార్యాలయం, మినీ స్టేడియం, మినీట్యాంక్ బండ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం తొర్రూర్ ప్రాంత ప్రజా సమస్యల పోరాట వేదిక ఆధ్వర్యంలో పోరాట రూపంలోకి వెళ్లాలని కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు. ఈనెల 20వ తేదీన ప్రభుత్వ హైస్కూల్ ముందు ప్రత్యేక బాలికల హైస్కూల్ ఏర్పాటు చేయాలని, 23వ తేదీన ప్రభుత్వ ఆస్పిటల్‌ను 100పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి, పోస్టుమార్టం సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలనే డిమాండ్‌లతో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తొర్రూర్ అభివృద్ధికి నిధులు ఇవ్వకపోతే తదుపరి కార్యక్రమాలు, ఆందోళన పోరాటాలు వేదిక ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని ఈ వేదిక ద్వారా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేదిక కోకన్వీనర్ బొల్లం అశోక్, ముంజంపల్లి వీరన్న, ఆలకుంట్ల సాయిలు, ఎండి యాకూబ్, బంధు మహేందర్, గణపురం లక్ష్మణ్, ధారావత్ సుమన్, సాంబయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చర్చనీయాంశంగా మంత్రి వ్యాఖ్యలు

నవతెలంగాణ-మహబూబాబాద్

25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలో, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు ముందు ఈ వ్యాఖ్యలు చేయడంతో మరింత ప్రాధాన్యం ఏర్పడింది. అధికార పార్టీ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని పలు సర్వేల్లో వెల్లడైందని, పీకే ఐప్యాక్ సర్వేలోనూ ఇదే తేలిందని బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య ఆ మధ్య పెద్ద ఎత్తున చర్చ జరిగిన మాట వాస్తవం. తాజాగా అధికార పార్టీ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని, తాను చేయించిన సర్వేల్లో వెల్లడైందని మంత్రి పేర్కొనడం గమనార్హం.

25 మంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వాస్తవమే : వారిని మారిస్తేనే బీఆర్ఎస్ గెలుపు మంత్రి ఎర్రబెల్లి

రాష్ట్ర ప్రజలు కెసిఆర్ మళ్లీసీఎం కావాలని కోరుకుంటున్నారని, కానీ ఈ ఎమ్మెల్యేలు వద్దని అనుకుంటున్నారని, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నరసింహులపేటలో ఖమ్మం బహిరంగ సభకు జన సమీకరణ సమావేశంలోదయాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్‌పై ప్రజలు ప్రేమను పెంచుకుంటున్నారని అన్నారు. ఈనెల 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జన సమీకరణలో భాగంగా మంత్రి డోర్నకల్‌లో పర్యటించారు. ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌తో కలిసి నిర్వహించిన నిర్వహించిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి 75 నుంచి 100 సీట్లు గెలుస్తుందని జోస్యం చెప్పారు. అయితే కొంతమంది ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉన్న మాట వాస్తవమని, 25 మంది ఎమ్మెల్యేలను మారిస్తే బీఆర్ఎస్ 100 సీట్లు గెలవడం ఖాయమన్నారు. తాను వ్యక్తిగతంగా చేయించిన సర్వేల ఆధారంగా చెబుతున్నట్లుగా పేర్కొన్నారు. తన సర్వేలు ఎప్పుడు తప్పు కాలేదని కూడా పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ పేరుతో స్మృతివనం ఏర్పాటు చేయాలి

50 ఏళ్లు దాటిన ప్రతీ రజకునికి మూడు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పేరుతో పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో పది ఎకరాల స్థలంలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో తెలంగాణ రజక వత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో 2023 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ రజక వత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు చిట్యాల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రజక వత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్‌తో కలిసి నరేష్ మాట్లాడుతూ నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం పోరాటం కొనసాగిస్తున్న రజకులు ధీమాగా బతికేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.రజకులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి వృత్తి పనిని చేస్తున్నారని, అనేకమంది చెరువులు, కుంటల వద్ద వృత్తి పని చేస్తున్నారని, ప్రమాదాలు జరిగితే వారి భద్రత కోసం ప్రభుత్వం ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రజకులకు స్వయం ఉపాధి కోసం విద్యుత్ ఇస్త్రీ పెట్టెలను ఇవ్వాలని, ఉచిత విద్యుత్ పథకాన్ని ఎల్టి 2 నుండి 4కు మార్చాలన్నారు. 50 ఏళ్ల నిండిన రజకులకు 3 వేల పెన్షన్ ఇవ్వాలని సామాజిక రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో, విద్యా సంస్థల్లో, సంక్షేమ హాస్టల్‌లో, దేవాలయాల్లో రజకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, డిమాండ్ల సాధన కోసం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మండల ఉపాధ్యక్షులు జ్యోతి యాదగిరి, సహాయ కార్యదర్శి వేముల రాములు, కోశాధికారి పోలాస సోమయ్య, సభ్యులు చిట్యాల మధు, సురేష్, జ్యోతి అంజయ్య, ఏలూరు వేణు, కొన్నె యాకయ్య తదితరులు పాల్గొన్నారు.





బహుమతులు అందజేసిన సీపీఎం మండల కార్యదర్శి తిలక్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు ముగ్గుల పోటీ డాన్స్ ప్రోగ్రాంలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేసినట్లు సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు అన్నారు. మండలంలోని నైనాల గ్రామంలో జగన్నాథ మెమోరియల్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15, 16వ తేదీలో ముగ్గుల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, దానిలో ప్రతిభ కనబరిచిన వారికి యువజన సంఘం ఆధ్వర్యంలో బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ గ్రామంలో ఘనంగా సంస్కృతిక కార్యక్రమాలను మూడు రోజుల నిర్వహిస్తామని అన్నారు. అందులో పాటల పోటీలు ఆటల పోటీలు డ్యాన్స్ కార్యక్రమాలు ముగ్గుల పోటీలను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని అన్నారు. అనంతరం మూడవరోజు కార్యక్రమాన్ని నిర్వహించి అందులో ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి గెలుపొందిన ఆడపు మహేశ్వరి రెండవ బహుమతి, ఏర్పుల శిరీష మూడవ బహుమతి, వ్యాసం మంజుల ఎంపికైన వారికి బహుమతులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిలక్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలనలో పెద్ద మధ్యతరగతి ప్రజలపై పేద ప్రజలపై భారాలు మోపుతున్నదని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కేటాయించిన వారికి నిధులు తగ్గించకుండా పేదలను మరింత పేదలను చేస్తుందని అన్నారు. కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసే విధంగా కుట్రలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి రామరాజు, తోట నరసయ్య, బాణాల యాకయ్య, తోట శ్రీను, ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం

అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వడ్డిచర్ల గ్రామ సర్పంచ్ కడారి క్రిష్ణని మాజీ ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు తాటికొండ రాజయ్య మంగళవారం పరామర్శించారు. వీరి వెంట జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు,లింగాలఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బసవగాని శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గండి మంగమ్మ యాదగిరి, ఎంపీటీసీలు గోలి రాజు, తీగల సిద్దు గౌడ్, ఎర్ర సోమలక్ష్మి కుమార్ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : జంగా రాఘవరెడ్డి



నవతెలంగాణ-జఫర్‌గడ్

గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి గ్రామ శాఖ అధ్యక్షులు కృషి చేయాలని కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జంగా రాఘవరెడ్డి తెలంగాణ రాష్ట్రం అందరి పోరాట ఫలితంగా కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన నుండి దొరల పాలన సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా, పిసిసి కార్యదర్శి అమత రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, సర్పంచ్ బల్లెపు వెంకట నరసింహారావు, ఎంపీటీసీ మాదార పూ రజిత యాకయ్య, ఉప సర్పంచ్ కలకోట అనిల్, నియోజకవర్గ యూత్ నాయకులు తాటికాయల రాజేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలపాలైన ఘటన మంగళవారం మండలంలోని రాఘవపూర్ గ్రామంలో జరిగింది. హైద్రాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న రెనాల్ట్ ట్రైబర్ కారు రాఘవపూర్ శివారుకు చేరుకునే సమయానికి అదుపు తప్పి, డివైడర్ మీదుగా ఎగిరి వరంగల్ నుంచి హైద్రాబాద్ వెళ్తూ, ఎదురుగా వస్తున్న హ్యుందాయ్ కారును ఒక్కసారిగా ఢీకొట్టింది. ఈక్రమంలో రెనాల్ట్ కారులో పొట్ల పురుషోత్తం తన కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. హైద్రాబాద్ వైపుగా వెళ్తున్న హ్యుందాయ్ కారు డ్రైవర్ అజయ్, పత్రి లక్ష్మి ప్రసాద్ స్వల్ప గాయాలు కాగా, పత్రి నాగలక్ష్మికి తలకు బలమైన గాయమైంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

రెండవ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయ్యాలి

మాజీ ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి



నవతెలంగాణ-జనగామ

అనునిత్యం విశ్రాంతి లేకుండా అదనపు పని భారంతో పనిచేస్తున్న 2వ ఎఎన్ఎంలను వెంటనే రెగ్యులరైజ్ చేయ్యాలని, వారికి రావలసిన బకాయిలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్ కోసం అందరూ ఐక్యమై పోరాడాలని ఎఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు సి.హెచ్.రాజారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం రెండవ ఎఎన్ఎం సమస్యలపై ఏఐటీయూసీ రాష్ట్ర అనుబంధ సంఘం పిలుపు మేరకు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండవ ఎఎన్ఎం కార్యకర్తలు ధర్నా నిర్వహించి అనంతరం డిఎంఅండ్‌హెచ్ఓ మహేందర్‌కి సమస్యలతో కూడిన మెమోరాండం ఇచ్చారు. అనంతరం రాజారెడ్డితో పాటు కవిత, ఉజ్వల మాట్లా డుతూ గత 15 సంవత్సరాలుగా పని చేస్తూ కరోన సమయంలో రాత్రి పగలు అనేక ప్రాణాలను పాణంగా పెట్టి పనిచేసిన రెండవ ఏఎన్ఎంలు అధిక పనిభారంతో అతితక్కువ వేతనంతో నేటికి పని చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2వ ఎఎన్ఎంలతో ఎంతో పని చేసిన వారికి ఇవ్వవలసిన సమానవేతనం ఇవ్వడం లేదని, అలాగే యూనిఫామ్ లు, టిఎ,డిఎలు ఇవ్వాలని, బదిలీల అర్జీ పెట్టుకున్న వారిని బదిలీ చేయ్యాలనే 16 డిమాండ్స్ పై పోరాడాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో కవిత, మౌనిక, ఏ.రజిత,ఉజ్వల, విజయ భవాని,కల్యాణి, హైమావతి, సునీత, స్వప్న, హఫీజ్, లత, పావని పాల్గొన్నారు.

దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

దివ్యాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి హజీమ్

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు బ్యాక్ లాక్ పోస్టుల బర్తీలో ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని నవతెలంగాణ దివ్యంగుల రాష్ట్ర ఫోరమ్ వ్యవస్థాపకులు ఎండి.హాజీమ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలంలోని బమ్మెరలో నవతెలంగాణ రాష్ట్ర దివ్యంగుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పంతులు ప్రభాకర్ రావుతో కలిసి దయన్న సేవ సమితి 2023 నూతన క్యాలెండర్‌ను పోతన మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు శీల అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, నియోజకవర్గ గౌరవాధ్యక్షులు రావుల సత్యనారాయణ, జిల్లా నాయకులు దిండిగాల వెంకన్న, మండల నాయకులు భూక్య భీకు,స్టేషన్ ఘనపూర్ నాయకులు శ్రీకాంత్, జనగాం జిల్లా నాయకులు పెరబోయిన శ్రీధర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, ప్రచార నాయకులు మాలోత్ శంకర్, పాలకుర్తి మండల అధ్యక్షులు మద్దికుంట్ల స్వామి, మండల నాయకుడు జీలకర శ్రీను,మహిళా నాయకులు దారావత్ మంగమ్మ,ఎస్.కె మౌలాబీ,కొమ్ము మంజుల పాల్గొన్నారు.

టీయస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా మల్లారెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

రంగారెడ్డి జిల్లాలో ఈ నెల 13,14 తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభలలో మహబూబాబాద్ చెందిన ఉపాధ్యాయులు సామ మల్లారెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మల్లారెడ్డి మహబూబాబాద్ జిల్లాలోని తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళీకృష్ణ, షేక్ యాకూబ్‌లు జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మురళి కష్ణ షేక్ యాకూబ్ మాట్లాడుతూ జిల్లాలో మల్లారెడ్డి గత 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు సేవలందిస్తున్నారనీ, అనేక ఉద్యమాలలో పాల్గొని ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. సాధారణ కార్యకర్త నుండి మండల బాధ్యులుగా, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా, నూతనంగా మహబాద్ జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా అధ్యక్షులుగా సేవలందించి ఇప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తన పై విశ్వాసం ఉంచి రాష్ట్ర కార్యదరి గా ఎన్నుకున్నందుకూ తన పై ఇంకా బాధ్యత పెరిగిందని తన శక్తి మేరకు సంఘాభివృద్ధికీ, ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

డెకరేషన్ అండ్ లైటింగ్ సౌండ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

డెకరేషన్ అండ్ లైటింగ్ సౌండ్ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం స్థానిక హరిహర క్షేత్రంలో సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు మిట్టకోల లక్ష్మణ్, గౌరవ సలహాదారుడు వనపర్తి సమ్మయ్య ల ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షులుగా జలగం శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎండి నదీమ్ పాషా, కోశాధికారిగా ఎం.ఉమేష్, ఉపాధ్యక్షులుగా డీ. కామేష్, సహాయ కార్యదర్శిగా ఏ.రమేష్‌లు ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ బయ్యారంలో నిర్మించాలి

చిత్తశుద్ధి లేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఉక్కును ప్రయివేటు కంపెనీలకు కట్ట బెడితే తిరుగుబాటు తప్పదు

కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కిషన్ నాయక్

నవతెలంగాణ-బయ్యారం



అపారమైన ఖనిజ సంపద నిక్షిప్తమై ఉన్న బయ్యారంలోనే ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి, స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ వారికి అప్పగించే ఆలోచనలను మానుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకు రానందున బయ్యారంలో జిందాల్ కంపెనీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే సంపూర్ణంగా సహకరిస్తామని, వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మంత్రి కేటీఆర్ జిందాల్ సంస్థ యండీ సజ్జన్ జిందాల్‌కు హామీ యివ్వటాన్ని తీవ్రంగా ఖండించారు. రక్షణ స్టీల్స్ ఒప్పందాన్ని రద్దు చేయించింది జిందాల్ కు యివ్వటానికి కాదని ఆయన అన్నారు. విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమకు నిర్దిష్ట హామీ యిచ్చినా బీజేపీ ప్రభుత్వం దానిని అమలు చేయటానికి సిద్దంగా లేదని, దానిని సాకుగా చూపి టిఆర్ఎస్ ప్రభుత్వం బయ్యారం ఉక్కును ప్రయివేటు వాళ్ళకు కట్టబెట్టడానికి పూనుకొంటున్నదని ఆయన అన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అన్ని వనరులు ఉన్న బయ్యారంలోనే ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ నిర్మాణ విషయంలో బిజెపి, టీఆర్ఎస్ ప్రభుత్వాలు తోడు దొంగలై తెలంగాణ హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. తెలంగాణలోని ఏడు మండలాలు పోలవరం క్రింద ముప్పునకు గురి అయ్యాయని, ఆంధ్రలో విలీనం అయిన సందర్భంలో దానిని ఓడిసిపోయిన ముచ్చటగా అభివర్ణించి చట్టాన్ని అడ్డుకోలేము అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టబద్ధంగా సాధించుకున్న మన హక్కు అయిన బయ్యారం ఉక్కు పరిశ్రమను సాధించుకోవడానికి కేంద్రం పై తగిన ఒత్తిడి పెంచడం లేదని, విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆ చట్టంలో పేర్కొన్న విధంగా ఉక్కు పరిశ్రమ సాధన కోసం ఉద్యమించాలని అన్నారు. ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే ఆలోచనను మానుకొని ప్రభుత్వ రంగ పరిశ్రమ ఏర్పాటు చేయాలని అన్నారు.



గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహాబూబాబాద్

గ్రామ సభను సద్వినియోగం చేసుకోవాలని గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం కొరకు గ్రామసభ ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ సర్పంచ్ బోడ లక్ష్మణ నాయక్ అన్నారు. మంగళవారం ఇస్లావత్ తండా గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడారు. భారత రాజ్యాంగం ప్రకారం ద్వారా గ్రామ సభకు విస్తృతమైన అధికారులు ఇవ్వడం జరిగిందని, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామ గ్రామంలోని ప్రజలు అభిప్రాయాలను స్వచ్ఛందంగా చెప్పుకోవచ్చని వాటిని గ్రామ సభ ఆమోదంతో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. రేపటినుండి జరుగు కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామంలోని పలు సమస్యలపై సభ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాకంబరం గ్రామ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, పాలక సభ్యులుఇస్లావత్ మంగమ్మ, బానోత్ శ్రీను, వెంకటేష్, నునావత్ కిషన్, భానోత్ అమర్ సింగ్, గూగులోత్ శశి కుమార్, ఇస్లావత్ కేశ్య గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ వీరన్న, గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలలో ఉపాధి పనులు కేరళ తరహాలో చేపట్టాలి

ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ బియ్యం తగ్గించటం సరైనది కాదు

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న

నవతెలంగాణ-మరిపెడ

మున్సిపాలిటీలలో ఉపాధి పనులు కేరళ తరహాలో చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో సభ్యత క్యాంపెయిన్ చేశారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి పనులు నిలిచిపోవడంతో కూలీలకు పనులు దొరక్క సుదూర ప్రాంతాలకు వలస పోతున్నారని, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 18 వేల జనాభా ఉండగా అందులో 18 తండాలు ఎస్సీ ఎస్టీ జనాభా ఎక్కువగా రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్నారని, వెంటనే ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేషన్ బియ్యం ప్రతి ఒక్కరికి కిలో బియ్యం తగ్గించి ఇవ్వడం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ఇలాంటి చర్యలు చేపడుతున్నారని, వెంటనే ఉపసంహరించు కొని రేషన్ కార్డు పై 16 రకాల సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సొంత స్థలం ఉన్న నిరుపేదల నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తాటి కొండ అనంత చారి, సుహాసిని, మండల నాయకులు దొంతు సోమన్న, భూకే చంద్రనాయక్, దొంతు మమత, సుభద్ర, కమలమ్మ, సావిత్రి, నాగమ్మ, సంధ్య, కౌసల్య, సరిత, భద్రమ్మ, చంద్రకళ, నిర్మల, ముత్తాజ్ హసీనా, తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మం సభకు తరలిరావాలి : వంశీదర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

నేడు ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ మండల ఇంచార్జి, లింగాల గణపురం జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో నిర్వహించిన సీఎం సభ జనసమీకరణలో వారు పాల్గొని మాట్లాడారు. ఖమ్మంసభ ద్వారా సీఎం కేసీఆర్ దేశ రైతులు, ప్రజలు, రాజకీయ వర్గాలకు బీఆర్ఎస్ ఎజెండాపై పూర్తి స్పష్టతనిస్తారని తెలిపారు. జాతీయ రాజకీయాల్లో అడుగిడిన తరువాత జరుగుతున్న తొలి సభను విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. కార్యకర్తలు మండలం నుండి సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, సర్పంచ్ దుంపల జమున సమ్మయ్య, మండల నాయకులు బొమ్మెరబోయిన రాజు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ షర్ఫుద్దీన్, ఉపసర్పంచ్ నానబాల సోమల్లు, వార్డు సభ్యులు పాశం పరుశరామ్, ముస్కు మహేందర్, బైన సౌజన్య, దుంపల చిన్న ఉప్పలయ్య, నాయకులు పాశం రమేష్, ఓరుగంటి సందీప్ పాల్గొన్నారు.

బీజేపీ జెండాను ఆవిష్కరించిన హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోనీ వడ్డెరగూడెంలో భారతీయ జనతా పార్టీ గద్దె ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్ బిజెపి జెండా గద్దెను ఆవిష్కరించారు. తదుపరి వివిధ పార్టీలకు చెందిన వారు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పురి వెంకన్న, గిరిజన ముర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు, గూడూరు మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్. శివరాత్రి సాంబయ్య, బిజెపి జిల్లా నాయకులు మిరెడ్డి సురేందర్, కుంచపు రవి, ఓర్సు ధర్మేందర్, సాంబయ్య, సంపంగి రాజు, ఓర్సు పెద్ద మల్లయ్య, సూర మహేందర్, శివరాత్రి సురేష్, అనిల్ శ్రీశైలం నాగరాజు, రవి, వెంకన్న, మెరుగు మల్లయ్య రాజు, చుంచ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



మల్లికార్జున్ పై దాడికి నిరసనగా తహసిల్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

నిజామాబాద్ జిల్లాలో కోటగిరి గ్రామంలో దళిత టీచర్ మళ్ళీ కార్జున్ ను కులం పేరుతో దూషించి గుడిలోకి తీసుకపోయి బొట్టు పెట్టి గ్రామం విధుల్లో తిప్పి, కొట్టి అవమాన పర్చిన బిజెపి రౌడీ ముఖలను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఇలాంటి చర్యలను ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ దళితుడైన మల్లికార్జున్ కులం పేరుతో ఘోరంగా అవమానపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలని దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. వినాయక పండగకు చందాలు ఇవ్వలేదని కారణంతో మల్లికార్జున్ పై కక్ష పెంచుకొని అదును చూసి ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఈరోజు మతం పేరుతో ప్రజల్లో చీలికలను తీసుకొచ్చి లబ్ధి పొందాలని చూస్తున్నారని వారు అన్నారు. సామాజిక న్యాయం దళితుల ఆత్మ గౌరవాన్ని రక్షించాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని అందుకే ఈ దాడిని ఖండిస్తూ సిఐటియు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట నాగన్న, జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్, కుర్ర మహేష్, దుర్గారావు, గాడి పెల్లి శ్యామ్, బానోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మగువలకు మక్కువైనవి ముగ్గులు

సంక్రాంతి తెచ్చిన సంబరాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలకు ముగ్గులకు విడదీయరాని బంధం ముగ్గులు అంటే మహిళలకు ఎంతో మక్కువ ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలకు ప్రీతి కరమైన సంక్రాంతి పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషాలు సంబరాల మధ్య జరుపుకున్నారు. మహబూబాబాద్ జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు ఆశయాలు ఆకాంక్షలతో నూతన సంవత్సరంలో వచ్చిన మొదటి పండుగ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఊరువాడ ముగ్గుల పోటీలతో సంబరాలు జరుపుకున్నారు. పోరువాడ ప్రజలు సంక్రాంతి సంబరాలను పిండి వంటలతో జరుపుకున్నారు. మంత్రి సత్యవతి రాథోడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదులశ్రీనివాస్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. సిపిఎం ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య బహుమతులు ప్రధానం చేశారు. పండుగ రోజు ప్రధాని ప్రారంభించిన వందే భారత రైలు మానుకోట రైల్వే స్టేషన్లో కాసేపు ఆగింది. యువత, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. రంగురంగుల గాలిపటాలు ఆకాశంలో కనువిందు చేశాయి. మానుకోట వీధులన్నీ ఇంద్రధనస్సు లాంటి రంగవల్లులతో వెల్లివిరిసాయి. ప్రజలు నూతన సంవత్సరాలతో సంబరాలు జరుపుకున్నారు. ముగ్గులలో కొలువుతీరిన గొబ్బెమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహబూబాబాద్ పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. 100 మంది మహిళలు ముగ్గులు వేసి అలరించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-కూసుమంచి

నేడు ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన పాలేరు నియోజకవర్గం నుండి దాదాపు 70 వేల మంది ప్రజలు సభకు హాజరవటానికి కావాల్సిన ఏర్పాట్లు చేయటం జరిగింది. కావున పాలేరు నియోజకవర్గ ప్రజలందరూ సకాలంలో భారీ సభకు హాజరై, విజయవంతం చేయవలసిందిగా కోరారు. ప్రజలందరు వాహనాల్లో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ, పోలీస్ వారి సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో సభకు హాజరై, తిరు ప్రయాణంలోను జాగ్రత్తగా ఇండ్లకు క్షేమంగా వెళ్లాలని కోరారు.

గులాబీమయమైన తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలన

తల్లాడ : ఖమ్మం కేంద్రంలో బీఆర్ఎస్ బహిరంగ సభ సందర్భంగా తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌ను బీఆర్ఎస్ శ్రేణులు గులాబీ రంగు తోరణాలతో తీర్చిదిద్దారు. ఏ గ్రామాల నుండి వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎంత మందిని తరలిస్తున్నారు. అనే విషయాలను పార్టీ శ్రేణులను అడిగి సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వివరాలు సేకరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సైనికులలా పనిచేసే విజయవంతం చేయాలని కోరారు.